సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 22 నవంబర్ 2023 : పేజీలు 16

## అంబర్‌పేటలో

# కమలానికి ఎదురుగాలి

- పార్టీకి దూరమవుతున్న కేడర్
- కరుడుగట్టిన నేతలు పార్టీకి గుడ్‌బై
- పార్టీ శ్రేణుల్లో తీవ్ర నిరుత్సాహం
- గత ఎన్నికల్లో 1016 ఓట్ల తేడాతో బీజేపీ ఓటమి
- ఈ ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కదంటూ ప్రచారం



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః అంబర్‌పేటలో భారతీయ జనతా పార్టీకి ఎదురుగాలి వీస్తోంది. నియోజకవర్గంలో బీజేపీ ముందు నుంచి బలంగాఉంది. గత మూ డు పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిం చిన ప్రస్తుత కేంద్రమంత్రి, మిగతా 2లో

## కెసిఆర్‌ని బొందపెడితే

# 4 వేలు పెన్షన్

- నవీన్ యాదవ్ నాయకత్వంలో అజహరుద్దీన్‌ని గెలిపించండి నియంత పాలనకి చరమగీతం పాడుదాం
- జూబ్లీహిల్స్ నుంచి అజహరుద్దీన్‌ను గెలిపిస్తే రాష్ట్రం 6 గ్యారంటీలను అమలుచేస్తాం
- యూసుఫ్ గూడా రోడ్ షోలో రేవంత్ రెడ్డి
- రేవంత్ రెడ్డికి యూసుఫ్ గూడాలో అపూర్వ స్వాగతం
- గజమాలతో సత్కారం ఖడ్గం చూపిస్తూ విజయ విజయదరహాసం చేసిన రేవంత్



వివరాలు 2లో

# ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

## మోసపోయి అభివృద్ధిని ఆగం చేయొద్దు : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : ప్రతిపక్ష నాయకుల మాటలకు మోసపోయి అభివృాఎద్ధిని ఆగం చేయొద్దని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. మంగళవారం 129 - సూరారం డివిజన్ కౌసల్య నగర్, మార్కండేయ నగర్, బసవతారక నగర్, నెహ్రూ నగర్, సంజయ్ గాంధీనగర్, హెచ్‌ఎంటి సొసైటీ, షాపూర్ నగర్ మార్కెట్, న్యూ షాపూర్ నగర్, కళావతి నగర్ లలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్ - కొంపల్లి మున్సిపాలిటీలు, జిహెచ్‌ఎంసి లోని 8 డివిజన్లలోని అన్ని ప్రాంతాలలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి కష్టాలను తీర్చగలిగామని అన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృాఎద్ధిని చేపడతామని తెలియజేశారు. మిగతా 2లో

## ఈ ఎన్నికల అనంతరం

# కేసీఆర్‌ను ఇంటికి పంపించాలి

- తెలంగాణను అప్పుల్లోకి నెట్టిన ఘనత కేసీఆర్‌దే
- జూబ్లీహిల్స్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: తెలంగాణలో జరుగుతున్న ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను ఇంటింకి పంపించడానికి ప్రజలు సమాయత్తం కావాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పుల్లోకి నెట్టిన ఘనత కేసీఆర్‌దేనని ఆమె పేర్కొన్నారు. జూబ్లీహి ల్స్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రె డ్డికి మద్దతుగా కళ్యాణ్‌నగర్‌లో మంగళవారం వివిధ వర్గాలతో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి సీతారామన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల త్యాగాల మిగతా 2లో



# కంటోన్మెంట్‌లో బీజేపీని బొందపెట్టాలి : కేటీఆర్



- కంటోన్మెంట్‌లో మంత్రి కేటీఆర్ రోడ్ షో
- అన్నానగర్, పికెట్‌లో రోడ్ షో సూపర్ సక్సెస్
- బీజేపీ, కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన మంత్రి కేటీఆర్
- లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి
- ఆడబిడ్డను బద్నాం చేస్తున్న బీజేపీని బొందపెట్టాలని పిలుపు

వివరాలు 2లో

# కంటోన్మెంట్‌లో బీజేపీని బొందపెట్టాలి: కేటీఆర్

సికింద్రాబాద్ మేజర్ న్యూస్; కంటోన్మెంట్ అభివృద్ధి బాటలో మరింత ముందుకు సాగాలంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి కేటీఆర్ కోరారు. కంటోన్మెంట్ పరిధిలోని భూములకు బదులు ఇతర చోట భూములిస్తామంటే కేంద్రంలోని బీజేపీ సర్కారు ఒప్పుకోవడం లేదని మండిపడ్డారు. కంటోన్మెంట్ ప్రజల బాగోగులను పట్టించుకోని బీజేపీని డిపాజిట్ కు దక్కకుండా ఓడించాలని పిలువునిచ్చారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్నానగర్, ఆ తర్వాత పికెట్ లో మంత్రి కేటీఆర్ రోడ్ షోలో పాల్గొన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత కలిసి క్యాంపెయిన్ చేశారు. ఈ సందర్భంగా జనం వేలాదిగా తరలివచ్చారు. అన్నానగర్, పికెట్ గులాబీ జెండాలతో కిక్కిరిసిపోయాయి. భారీ జనసందోహం కనిపించింది. ఇసుకేస్తే రాలనంత జనం తరలివచ్చారు. జై కేసీఆర్, జోహార్ సాయన్న నినాదాలతో అటు అన్నానగర్ ఇటు పికెట్ హోరెత్తాయి. గులాబీజెండలే రామక్క పాట మార్మోగింది. కేంద్రం మెడలు వంచి, బీ2 భూములకు పట్టాలిప్పించే సత్తా కేసీఆర్ కే ఉందన్నారు మంత్రి కేటీఆర్. కేంద్రం సహకరించకున్నా కంటోన్మెంట్ ప్రజలకు మాత్రం ఉచితంగా మంచి నీళ్లు ఇస్తున్నామని గుర్తు చేశారు. అన్ని సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని అన్నారు. మోదీ అన్ని ధరలు పెంచి, పిరమైన ప్రధానిగా మారారని దుయ్యబట్టారు. అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ తో తెలంగాణకు ఒరిగేదేమీ లేదని ఎద్దేవా చేశారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న వివాదరహితమైన నాయకుడని.. అలాంటి నాయకుడి కుమార్తె లాస్యనందితపై బీజేపీ నేతలు బురదజల్లుతున్నారని మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దిక్కుమాలిన వీడియోలతో దుష్ప్రచారం చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ప్రజల ముందుకు వస్తున్న ఆడబిడ్డపై... లేనిపోని అభాండాలు వేస్తున్న బీజేపీని బొందపెట్టాలని పిలువునిచ్చారు. కంటోన్మెంట్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత గెలిస్తే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని మంత్రి కేటీఆర్ భరోసా ఇచ్చారు. మేనిఫెస్టోలో ప్రకటించిన కొత్త పథకాలు అమలవుతాయన్నారు. సాయన్నలాగే లాస్యనందితను కూడా భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి కేటీఆర్ కోరారు. అటు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత మాట్లాడుతూ.. నవంబర్ 30న కారు గుర్తుకే ఓటేసి, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ తోనే కంటోన్మెంట్ లోని నిరుపేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ రోడ్ షోలో సీనియర్ నాయకులు ఎంఎన్ శ్రీనివాస్, బెవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేశ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్, లోకనాథం, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరి, తో పాటు సీనియర్ నేతలు టీఎన్ శ్రీనివాస్, నర్సింహ ముదిరాజ్, దేవేందర్ తో పాటు పలువార్డుల అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, ఉద్యమకారులు, మహిళా నాయకులు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కెసిఆర్‌ని బొందపెడితే 4 వేలు పెన్షన్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: రాష్ట్రం లో కెసిఆర్ నియంత్రణ పాలన నుంచి ప్రజలకు విముక్తి కలగాలని, ఈ ఎన్నికల్లో కెసిఆర్ ని బొందపెడితే 4 వేలు పెన్షన్ ఇస్తానని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. యూసుఫ్ గూడా చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన రోడ్ షో కి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. యూసుఫ్ గూడా లో రేవంత్ కి అపూర్వ స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించారు. హాజరైన వేలాది మంది యువత, మహిళలను చూసి అజహరుద్దీన్ గెలువు ఇక్కడే కన్ఫర్మ్ అయ్యిందని, 30 మెజార్టీ తో అజహరుద్దీన్ గెలుస్తారని రేవంత్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ నాయకత్వం లో అజహరుద్దీన్ ని గెలిపించాలని కోరారు. నవీన్ యాదవ్ తోడుంటే అజహరుద్దీన్ కి అన్ని విజయాలే అని రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ అన్యాయాలు ఎక్కువయ్యాయని, బిఆర్ఎస్ నాయకులు ప్రజలను భయభ్రాంతుల్లోకి నెడుతున్నారని అన్నారు.

## ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు



**మొదటి పేజి తరువాయి** :సంక్షేమం, అభివృాఎద్ధిని కొనసాగించేందుకు బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు వుప్పాల భాస్కర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, సీనియర్ నాయకులు మధుమోహన్, ఫెరోజ్, ప్రభుదాస్, రామ్ బాటి, మల్లారెడ్డి, సాజిద్, ముకుంద, అజ్జు, నాయకులు, కార్యకర్తలు, పలు కాలనీల సంక్షేమ సంఘం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం

- పేదల సంక్షేమమే కాంగ్రెస్ మేనిఫెస్టో
- అల్లాపూర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ పాదయాత్ర





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ తోనే పేదలకు న్యాయం జరుగుతుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రామారావు నగర్, హరి నగర్, గణేష్ నగర్, రాధా కృష్ణ నగర్‌లలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్తి బండి రమేష్, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని బండి రమేష్ అన్నారు. భూ కబ్జాలు, ఎక్కడ చూసినా రౌడీయిజం చేస్తూ అరాచకాలు చేస్తున్నారని, ఇక మీ అరాచకాలు సాగవన్నారు. వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే నన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తు న్నారని తెలిపారు. మహిళలకి అన్ని విధాల మేలు జరిగే విధంగా అమ్మ సోనియా గాంధీ రేవంత్ రెడ్డి పథకా లను నిర్ణయించడం జరిగింది అని అన్నారు. అదేవి ధంగా ఇందిరమ్మ ఇల్లు, ఇల్లు లేని వారికి సొంత ఇంటి స్థలం ఇంటి నిర్మాణం కొరకు 5 లక్షల రూపా యలు సహాయం ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం కేటాయిస్తుందన్నారు. ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## అంబర్‌పేటలో కమలానికి ఎదురుగాలి

**మొదటి పేజి తరువాయి** :పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డికి నియోజకవర్గంలో మంచి పట్టు ఉంది. అలాగే కృష్ణా యాదవ్ కూడా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. గత 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పై పోటీ చేసిన కిషన్ రెడ్డి కేవలం 1016 ఓట్లు స్వల్ప తేడాతో ఓటిమి పాలైన సంగతి తెలిసిందే. అనంతరం 3 నెలల వ్యవధిలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన కిషన్‌రెడ్డికి వచ్చిన మెజార్టీ 68వేలు కాగా..అంబర్‌పేట నియోజకవర్గంలోనే 48వేల మెజార్టీ రావడం గమనార్హం. నియోజకవర్గంలో మళ్లీ పట్టు సాధించిన తరుణంలో పార్టీ అధిష్టానం ఇటీవల తీసుకున్న నిర్ణయాలతో పార్టీలోని సీనియర్ నాయకుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమయ్యింది. సంవత్స రాల నుంచి పార్టీ జెండాను భుజానవేసుకొనిని యోజకవర్గంలో బలమైన శక్తిగా తీర్చిదిద్దిన తమను పార్టీ విస్మరించిందని పలువురు సీనియర్ నాయకులు ఆవేదనకు గురయ్యారు.ఈ క్రమంలోనే నియోజ కవర్గంలో బీజేపీకి ముగ్గురు కార్పొరేటర్లు ఉండగా బాగ్ అంబర్పేట కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే. అలాగే మరో మాజీ కార్పొరేటర్ వనం రమేష్ కూడా పార్టీని వీడారు. సల్లకుంట డివిజన్ అధ్యక్షుడు రమణ నాయుడు, గోల్నాక డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్ యాదవ్, సీనియర్ నాయకులు పార్టీకి రాజీనామా చేయడంతో ఆ పార్టీ నేతల్లో ఆందోళన నెలకొంది. నియోజకవర్గంలో పట్టు నిలువుకోవడానికి బీజేపీ నానా తంటాలు పడుతోంది. తొలుత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అంబర్పేట నుంచి పోటీ చేస్తారని ప్ర చారం జరిగినప్పటికీ ఆయన పోటీ నుంచి తప్పు కున్నారు. నియోజకవర్గం లోని పలు డివిజన్ల నుంచి పటిష్టమైన నాయ కులు, కార్యకర్తలు పార్టీని వీడి బీఆర్ఎస్‌లో రడంతో బీజేపీకి కోలుకోలేని ఎదురుదెబ్బపడిం ది. గత ఎన్నికల్లో వచ్చినన్ని ఓట్లు కూడా వ స్తాయో రావోనన్న చర్చ విస్తృతంగా జరుగుతోంది. అంబర్పేట బీజేపీ అభ్యర్థిగా అధిష్టానం కృష్ణ యాదవ్ కు టికెట్ కట్టబెట్టింది. దీంతో పటిష్ట మైన కేడర్ బీజేపీని వీడిపోయింది. నియోజకవ ర్గానికి దాదాపు 20 సంవత్సారాలు దూరంగా ఉన్న ఆయన ప్రస్తుత ఎన్నికల్లో ఉనికి చాటుకుం టారా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉన్న కేడర్ అంతా పార్టీని విడిచిపోవడంతో ఉన్న ఓటు బ్యాంకును కాపాడుకునే పరిస్థితిలో ఉందని పా ర్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో కొనసాగుతున్న నాయకులు సైతం మనస్ఫూర్తి గా పనిచేసేందుకు ముందుకు రావడంలేదు. పా ర్టీలో ఉన్న పాత టీడీపీ నాయకులు మాత్రం కృ ష్ణయాదవ్ ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇ దీలా ఉండగా బీజేపీ అభ్యర్థిగా బరిలో ఉన్న కృ ష్ణయాదవ్ ప్రచారంకు కూడా ప్రజల నుంచి అం త ఆదరణ లేదన్న వార్తలు వినిపిస్తున్నాయి. ప్ర చారంలో ఆయన కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయమని మనస్ఫూర్తిగా అడిగిన దాఖలాలు ఇ ప్పటి వరకు కనిపించలేదు. ప్రచారంలోనూ ఆ యన కండువాపైన ఉన్న కమలం గుర్తును చూ పుతూ ముందుకు వెళ్తున్నారన్న చర్చ జరుగు తోంది. నకిలీ స్టాంపుల కుంభకోణం కేసు ఇంకా పెండింగ్‌లో ఉంటడం కూడా ప్రజలు ఇంకా మరచిపోలేదు. ఇప్పటికే పార్టీ క్యాడర్ దూరం కావడంతో నియోజకవర్గంలో బీజేపీ గ్రాఫ్ పూర్తి గా పడిపోతుందని రాజకీయ విశ్లేషకులు చెబు తున్నారు. విభిన్న పరిణామాలు ఇరుకున పెడుతున్న క్రమంలో జరగబోయే ఎన్నికల్లో కృష్ణ యాదవ్ కు డిపాజిట్ కూడా దక్కదనే ప్రచారం జరుగుతోంది.

ఈ ఎన్నికల అనంతరం

## కేసీఆర్‌ను ఇంటికి పంపించాలి

**మొదటి పేజి తరువాయి :**

పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని సుసంపన్నంగా మార్చాల్సిందిపోయి అధోగతి పాలు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి, అరాచకాలు మితిమీరిపోయాయని ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి కల్వకుంట్ల కుటుంబానికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని, ఈ ఎన్నికల అనంతరం వారిని ఇంటికి పంపాలని ఓటర్లను కోరారు. తెలంగాణ ప్రజలు విచక్షణ కలిగిన వారని, పరిస్థితులను గమనించి, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బీజేపీకే ఓటు వేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తోందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తేనే ఇక్కడ అవినీతి, అరాచకాలకు అడ్డుకట్ట పడుతుందని తెలిపారు. ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలు నివసించే జూబ్లీహిల్స్‌లో సౌమ్యుడు, విద్యావంతుడు, మచ్చలేని యువనేత అయిన పార్టీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం సమావేశంలో పలువురు అడిగిన ప్రశ్నలకు ఆమె చక్కగా సమాధానాలు చెప్పి సందేహాలను నివృత్తి చేశారు. వ్యాట్, పెట్రోల్ అంశాలపై ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు వాటిని పెంచుతున్నది ఎవరో ప్రజలు తెలుసుకోవాలన్నారు. తాను చెబితే పుట్టింటికి వచ్చి మేనమామ ఇల్లెక్కడ అని అడిగినట్లవుతుందని, ఇక్కడ ప్రజల సొమ్మును దోచుకుంటున్నదెవరో నాకన్నా, మీకే (ప్రజలకే) ఎక్కువ తెలుసన్నారు. సమావేశంలో జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి, పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు, నాయకులు కుంబాల గంగరాజు, కిలారి మనోహర్, అట్లూరి రామకృష్ణ, బంగారు ప్రశాంత్, జూటూరి కీర్తిరెడ్డి, ఆలపాటి లక్ష్మీనారాయణ, నందికాసి విజయ్‌కుమార్, కొండపల్లి చంద్రమోహన్, అల్లం ఈశ్వర్, బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్ , కృష్ణమూర్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు, ఇంటలెక్చువల్స్, సీనియర్ సిటిజెన్స్, పెద్ద ఎత్తున నియోజకవర్గ యువత తదిరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీది ప్రజల మేనిఫెస్టో

-కాంగ్రెస్‌పై కేసీఆర్ దుష్ప్రచారం -ప్రజాస్వామ్య తెలంగాణ కోసం కాంగ్రెస్‌ను గెలిపిద్దాం -కాంగ్రెస్ మేనిఫెస్టో సభ్యులు జానయ్య, హర్షవర్ధన్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసుస్థిరమైన అభివృద్ధి, ప్రజాస్వామ్య తెలంగాణ కోసం కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో రూపొందించామని, ప్రజా అవసరాలు దృష్టిలో పెట్టుకొని రాసిన మెనిఫెస్టో కాంగ్రెస్ పార్టీదని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో కమిటి సభ్యులు జానయ్య, హర్షవర్ధన్‌లు తెలిపారు. పూర్తి ప్రజల మెనిఫెస్టోపై కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ ప్రజల అవసరాలను గుర్తించి, కేసీఆర్ అమలు చేయలేని అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో రూపొందించిన కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో విషయంలో కేసీఆర్ దుష్ప్రచారం చేయడం హేయమైన చర్య అన్నారు. 14 అంశాలతో రైతు డిక్లరేషన్ ఇచ్చామని, విద్యార్థి, యువత డిక్టరేషన్ ప్రకటించామని, ద ళితులు, బంజారాలు, మైనార్టీ, బిసిలకు అందాల్సిన అభివృద్ధి అశాలను డిక్లరేషన్‌లో పొందు పరిచామని వారు పేర్కొన్నారు. వనస్థలిపురంలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో కమిటి సభ్యులు జానయ్య, హర్షవర్ధన్‌రెడ్డి, నాయకులు వెదిరె యోగీశ్వర్‌రెడ్డి, అల్లం భాస్కర్, తెలంగాణ సంచార జాతుల అధ్యక్షులు నరేందర్‌లు పాల్గొని పార్లమెంట్‌లో ఉండి తెలంగాణ తెచ్చిన ఉద్యమ నేత మధుయాష్కిగౌడ్ అసెంబ్లీలో ఉంటే ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తాడని హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కేసీఆర్ దురాగతాలు పోవాలంటే మధు యాష్కి అసెంబ్లీలో ఉండాలన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని, రైతు బంధు బంద్ అవుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తి అబద్దాలు చెపుతు దుష్ప్రచారం చేస్తున్నాడని, 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని వారు గుర్తు చేశారు. వృద్దాప్య ఫెన్షన్‌లను 4 వేలకు, దివ్యాంగుల పెన్షన్‌లను 6 వేల రూపాయలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్దంగా ఉందని, రైతు బందును ఏక కాలంలో 15 వేల రూపాయలు అందజేసేందుకు కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో స్పష్టంగా చెప్పిందని వారు తెలిపారు. వరదలు లేని హైదరాబాద్ నగరాన్ని రూపుదిద్దేందుకు ప్రణాళికా బద్దంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. యువత కోసం మెగా డిఎస్‌సి ద్వారా 6 నెలల్లో 25 వేల ఉద్యోగాల నియామకాలు జరుగుతాయని వెల్లడించారు.

కాంగెస్ పార్టీకే సంచార జాతుల సంపూర్ణ మద్దతు

ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఉన్న 15 వేల సంచార జాతుల సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఇస్తున్నట్లు తెలంగాణ సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు నరేందర్ తెలిపారు. సంచార జాతుల వారికి ఉన్న రిజర్వేషన్లకు అదనంగా 5 శాతం ప్రత్యేక రిజర్వేషన్లు ప్రకటించి విద్యా, ఉద్యోగ రంగాల్లోఅవకాశం కల్పించే కాంగ్రెస్ పార్టీకే తమమద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజా స్వామ్య పరిరక్షణకు, ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధి కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి మధు యాష్కిని గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# సుధీర్‌రెడ్డిని గెలిపించుకుంటాం

▶▶ అభివృద్ధికి పట్టం కడతాం ▶▶ వనస్థలిపురం తూర్పు కాలనీల వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గంను అన్ని విధాలుగా అబివృద్ధి చేసి అభివృద్ధి ప్రధాతగా ప్రజల మనసుల్లో ఉన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని వనస్థలిపురం తూర్పు కాలనీల వాసులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపించే సుధీర్‌రెడ్డి గెలుపుతోనే ఎల్బీనగర్ మరింత అభివృద్ధి సాదిస్తుందని వారు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సుబద్రానగర్ కాలనీ వాసుల ఆహ్వానం మేరకు కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీల వాసులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి అభివృద్ధి ప్రదాతను గెలిపించుకుంటామని అది తమ బాధ్యతగా స్వీకరిస్తామన్నారు. ఈ సందర్భంగా వనస్థలిపురం కాలనీలలో జరిగిన అభివృద్ధి పనులను వారు గుర్తు చేసుకున్నారు. మీ హాయాంలోనే మా ప్రాంతం అభివృద్ధి జరిగిందని, రాబోయే ఎన్నికల్లో మిమ్మల్ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. తమపై నమ్మకంతో తనను మరోసారి గెలిపిస్తానని హామి ఇచ్చిన కాలనీల వాసుల నమ్మకాన్ని వమ్ము చేయనని గెలిచిన అనంతరం ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా వినియోగించుకోవాలి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత రాజ్యాంగం కల్పించిన విలువైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ఓటరు మేలుకో ఓటు విలువ తెలుసుకో అంటూ కర్పూరి ఠాకూర్ సామాజిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అశ్విని ఆంజనేయులు ఆధ్వర్యంలో వనస్థలిపురం రెడ్ వాటర్ ట్యాంక్, బిఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం ప్రధాన కూడళ్లలో ప్లకార్డులు చేత పట్టి ఓటర్లకు అవగాహన కల్పించారు. మేము డబ్బు తీసుకోకుండా ఓటు వేస్తాం మరి మీరు వేస్తారా – వేయని నా ఓటు దేశానికి చేటు – ఓటు అనేది అమ్మకానికి కాదు – నమ్మకానికి, ఓటు విలువైన వజ్రాయుధం, బుల్లెట్ కన్నా బ్యాలెట్ బలమైనది, ప్రచారంలో ఉన్న ఊపు – పాలనలో చూపు అనే సూక్తులతో కూడిన ప్ల కార్డులను ప్రదర్శించారు. అదే స్పూర్తితో ఈ ఎన్నికల్లో ప్రతి ఓటరు ఓటు వేయాలని కర్పూరి ఠాకూర్ సామాజిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అశ్విని ఆంజనేయులు యువతకు సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. స్పూర్తి చాటుదాం – ఓటుకు పోటెత్తుదాం అని పలు అంశాలపై ఆయన సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వంశీ, పవన్, కృష్ణ, హరిబాబు, అంజి తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుపై ఓటు వేద్దాం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయించుకుందాం : ఎండి ఇబ్రహీం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ భారీ మెజారిటీతో గెలిపించుకొని నియోజకవర్గాన్ని మరింత అభివృా ఎద్ధి చేయించుకుందామని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ఇబ్రహీం అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా దీనబంధు కాలనీలో ఇంటింటికి తిరుగుతూ మన ప్రభుత్వం కేసీఆర్ సంక్షేమ పథకాలు వివరిస్తూ, ఎమ్మెల్యే గాంధీ చేసిన అభివృాఎద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గాంధీని గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర శెట్టి, జి.సత్యనారాయణ రెడ్డి, డి. అశోక్, చిన్న స్వామి, శ్రీను ముదిరాజ్, పవన్ ముదిరాజ్, రాజు ముదిరాజ్, కే.గిరి, ఎం.నవీన్, వార్డ్ మెంబర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేసిన అభివృద్ధిని చూసి మల్లారెడ్డిని గెలిపించాలి : ఉద్యమకారులు కూటికంటి వెంకటేష్‌గౌడ్

# బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సినాయర్ నాయకులు కూటికంటి వెంకటేష్‌గౌడ్ అన్నారు. కార్పోరేషన్‌లోని 5వ డివిజన్‌లో కూటికంటి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి మల్లారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు బంద్ అవుతాయని , పేదలకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని తెలిపారు. ప్రజలందరూ ఈనెల 30వ తేదిన జరుగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మహి ళాధ్యక్షురాలు ధనలక్ష్మి, మహిళా ఉపాధ్యక్షురాలు యాకమ్మ, విమల, నాయకులు దిలిప్, నరేష్ కృష్ణ, రవి, రాములు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్ :ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలువుతూ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం చేసిన శ్రీనివాస్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం. అడగనిదే అమ్మైనా అన్నం పెట్టదు అంటారు, అలాంటిది ఎవ్వరు అడగకుండా, ఎక్కడా ధర్నాలు, రాస్తారోకోలు చెయ్యకుండానే, ఏ రాష్ట్రంలో లేని ఎన్నో సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి, వాటిని విజయవంతంగా అమలు చేస్తూ, పేదప్రజలకు అండగా నిలిచిన కేసీఆర్ గారిని మూడవసారి ముఖ్యమంత్రిని చేస్తాం అంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో బిఅర్ఎస్ పార్టీ గెలుపుకు మీర్ పేట్, శ్రీనివాసనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మీర్ పేట్ లో ప్రచారం చేస్తున్న ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారిని శ్రీనివాస నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో, మర్యాదపూర్వకంగా కలిసారు. తమ కాలనీ వాళ్లకు ఏ అవసరం వచ్చినా ఆదుకునే గొప్ప మనసున్న నాయకుడు, ట్రస్ట్ ద్వారా పేదలకు సహాయపడుతున్న బండారి లక్ష్మారెడ్డి గారి కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కుమార్ గౌడ్, సెక్రటరీ ఎండి లైక్, కార్యవర్గం దిలీప్ కుమార్ దాస్, సాయి, జావిద్, కృా ఎష్ణ, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**Format C-1**

(for candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases

( As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court of WP (Civil) No.536 of 2011 (public interest Foundation and Ors. Vs. Union of India & Anr.)

**Name and Address of Candidate** : Anjan Kumar Yadav Mandadi, S/o of Maisaiah Yadav 20-1-587, Gollakidiki, Hyderabad-500064

**Name of the Political Party** : Indian National Congress

**Name of Election** : Telangana State Legislative Assembly

**Name of the Constituency** : 57 Musheerabad

**I Anjan Kumar Yadav Mandadi,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

| Sl No | Pending Criminal cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of court | Case No and Status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed |
| 1 | Not applicable | NA | 341, 353,427,21/76, RW 34 CPA. Wrongful restraint,Obstruction to the duties of police, Traffic Obstruction to the public also for damaging the police patrol vehicle | NIL | NIL |
| 2 | Hon'ble XIV ACMM | CC no 2831/2023 | 143,145,149r/w 149, 120(B), 341,336,427,152,153,353,506IPC and sec3 of PDPP Act. Unlawful assembly, argued and unwantedly pushed, sat in the middle of the road, obstructed free flow of traffic | NIL | NIL |
| 3 | Not applicable | NA | U/s 341, 290,r/w34IPC and 21/76 Hyd CP Act Gathered without permission, giving slogans against BRS party and also obstruct traffic movement | NIL | NIL |
| 4 | Not applicable | NA | U/s 341, 290, r/w 34IPC, Sec 51(b) DM Act 2005and Sec 21/76 of CP Act Rally without permissionduring the oath taking ceremony of Sri A Revanth Reddy, President of TPCC | NIL | NIL |
| 5 | Not applicable | NA | U/s 188, 269 IPC and 51 (b) of DM Act " We want 100 bed Hospital "raising slogans, violating the lockdown orders | NIL | NIL |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of the name of constituency

# ఈ సారి మలక్‌పేట్ కాంగ్రెస్‌దే- ఇంటింటా కాంగ్రెస్‌కి జై

-ఆజంపురాలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారానికి అపూర్వ స్పందన -ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్‌లు ఒకటేనని ప్రజలు తెలుసుకున్నారు - మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్





హైదరాబాద్ మేజర్ న్యూస్ :: మీకు ప్రభుత్వం ఇచ్చిన హామిలు నెరవేరాయా? డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఎంత మందికి వచ్చాయి? మీ కాలనీలో రోడ్లు బాగున్నాయా? నీళ్లు ఎలా వస్తున్నాయి? ఇన్నాళ్లు మీరు ఎంఐఎం పార్టీని ఆదరించారు, 15 ఏళ్లైనా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి.. ఈ సారి కాంగ్రెస్‌ను ఆదరించాలంటూ ఇంటింటికి తిరుగుతూ మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఆజంపురా డివిజన్‌లోని ముస్లీం మెటర్నటీ హాస్పిటల్ లైన్, కట్టెల మండి, ఉస్మాన్‌పురా, ఉప్పర్ బస్తీ తదితర కాలనీలలో పాదయాత్ర నిర్వహించారు. ఆ యాత్రలో ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజలను పలుకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బైక్‌పై తిరుగుతూ స్థానికులందరిని కలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మలక్‌పేట నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ తమ సొంత వారికే సంక్షేమ పథకాలు అందిస్తున్నది, అసలైన లబ్దిదారులను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆజంపురాలో గుంతలు పడ్డ రోడ్లు దర్శనమిస్తున్నాయి, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, వర్షాకాలం వస్తే వర్షపునీరు ఇండ్లలోకి చేరి ఇబ్బందులు పడుతున్నామంటూ పలువురు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఐఎం పార్టీకి ఇన్నాళ్లు అధికారం ఇచ్చిన ప్రజలు కాంగ్రెస్‌ను మనస్పూర్తిగా ఆదరిస్తున్నారన్నారు. ప్రతి ఇంటి నుంచి కాంగ్రెస్‌కు జై అంటూ నినాదాలు చేస్తూ కాంగ్రెస్‌కే ఓటేయ్యాలని నిర్ణయించుకున్నారన్నారు. ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని అన్నారు. మైనార్టీ ఓట్లు ఎంఐఎం సొంతం అనే బావన ఇన్నాళ్లు ఉండేదని, ఆ అపోహ ఇప్పుడు పటాపంచాలయ్యిందని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒకటేనని ప్రజలు పూర్తిగ అర్థం చేసుకున్నారని అన్నారు. ఈ సారి ఆ మూడు పార్టీలను ప్రజలు ఇంటికి పంపిస్తున్నారని, మలక్‌పేట్‌లో కాంగ్రెస్ గెలువబోతున్నదని అక్బర్ జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రాహుల్ సింగ్, నాయకులు కిషన్‌సింగ్, , అలీఖాన్, బాల్‌రాజ్,సాగర్ , సుమిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారం ముమ్మరం చేసిన ఎఐఎంఐఎం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ రషీద్ ఫరాజ్





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ ; ఎఐఎంఐఎం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ రషీద్ ఫరాజ్ ఎన్నికల ప్రచారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కార్మిక నగర్, రహ్మత్ నగర్ లో ఎన్నికల ఇంచార్జి అన్వర్ సాదత్ సాహబ్ తో కలిసి నిర్వహించారు. కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ నర్సింగ్ రావు, సులేమాన్, ఎఐఎంఐఎం ప్రైమరీ యూనిట్ సభ్యులు, క్రియాశీల సభ్యులు శ్రేయోభిలాషులు హాజరయ్యారు. 30 నవంబర్ 2023న ఎఐఎంఐఎం కి అనుకూలంగా విలువైన ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసారు

## జూబ్లీహిల్స్‌కి కెప్టెన్ చెయ్యండి

### అజహరుద్దీన్‌కు మద్దతుగా శ్రీకృష్ణ నగర్‌లో ఇంటింటా ప్రచారం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారత క్రికెట్ మాజీ కెప్టెన్ అజహరుద్దీన్ ని జూబ్లీహిల్స్ కి కెప్టెన్ చెయ్యాలని యూసుఫ్ గూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషోర్, రంజిత్ రెడ్డి, లియాఖత్ అలీ ఖాన్, రామ్ లక్ష్మణ్ పేర్కొన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్ కి మద్దతుగా యూసుఫ్ గూడా డివిజన్ శ్రీకృష్ణ నగర్ బి బ్లాక్ , సి బ్లాక్ లో ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు.

## అభివృద్ధిని చూడండి బీఆర్ఎస్‌ని గెలిపించండి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్:ఈ నెల 30వ తేదిన జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం చైర్మన్ నల్ల రఘుమా రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చంపాపేట డివిజన్ లో ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన కార్య క్రమంలో ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ పాల్గొన్నారు. కర్మాన్ ఘాట్ శుభోదయ కాలనీలో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి సుధీరన్నను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో చంపాపేట డివిజన్ బీ ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు ముదువు రాజి రెడ్డి, సుంకోజు కృష్ణమా చారి, పంగ శ్యామ్ కుమార్, కత్తుల రాంబాబు , మేక సురేందర్ రెడ్డి , వెంకట కృష్ణ , చేగొని మల్లేష్ గౌడ్ , చీర తిరుమలేష్ ,శ్రీనివాస్ కురుమ , శివ గౌడ్, చందు యాదవ్ , జగదీశ్ గౌడ్, జయప్రసాద్ రెడ్డి , పన్నా ముదిరాజ్ , చీర సాయినాథ్ , నాగరాజు , కొండా యాదగిరి , రోజా రెడ్డి , వసంత, బొంబాయి యాదయ్య, శ్రీకాంత్ ,యాదిరెడ్డి , వీణ , రమ , శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఎన్నికల ప్రచారంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ పాట పోస్టర్ ఆవిష్కరణ



సోమాజిగూడా/మేజర్ న్యూస్:సనత్ నగర్ నియోజవర్గంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆడియో , వీడియో పాటల పోస్టర్ ను సాయిబాబా నగర్ అధ్యక్షులు అర్జున్ పటేల్ గౌడ్ అధ్వర్యంలో తలసాని ఆవిష్కరించారు. అనంతరం ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున యువత తలసాని శ్రీనివాస్ యాదవ్ సంక్షేమ బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి , కర్ణాకర్ రెడ్డి ,కొత్తపల్లి రమేష్ గౌడ్ , ప్రవీణ్ రెడ్డి , గోపి లాల్ చౌహాన్ , నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డ్రైవరన్నలకు అండగా ఉంటా: ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



ఉప్పల్ మేజర్ న్యూస్ : ప్రగతి రథ చక్రాలను నడువుతూ నిత్యం అవస్థలు ఎదుర్కొనే డ్రైవర్లకు అండగా వుంటానని బిజేపి ఉప్పల్ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ హామీ ఇచ్చారు. ప్రభాకర్ మంగళవారం క్యాబ్, ఆటో, సెవెన్ సీటర్ ఆటోల డ్రైవర్లతో సమావేశమయ్యారు. అపరిష్కృతంగా వున్న డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అసంఘటిత కార్మికులలో మెజారిటీ శాతం కార్మికులు వుండే రవాణా రంగంలో డ్రైవర్ల సమస్యలపై దృష్టి పెట్టి, అన్ని రకాల న్యాయం జరిగేలా చూస్తానని మాట ఇచ్చారు. ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, సెవెన్ సీటర్ డ్రైవర్లు నిత్యం పోలీసుల వేధింపులు ఎదుర్కొంటుంటారు. అలాంటి వారికి ఎల్ల వేళలా అండగా వుంటానని ప్రభాకర్ చెప్పారు.. అంతే కాకుండా డ్రైవర్లు కొత్త ఆటోలు కొనుగోలు చేసుకునేందుకు సబ్సిడీ రుణాలు కూడా అందిస్తానని మాటిచ్చారు. గతంలో కూడా డ్రైవర్లకు అండగా వున్న విషయం గుర్తు చేశారు.

## పేదల కష్టాలు తీరాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలి



ఎల్ బి నగర్,మేజర్ న్యూస్: పేదల కష్టాలు తీరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ఆర్ సతీమణి విజయలక్ష్మి, ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళ మాజీ అధ్యక్షులు తమలపాకుల హర్షలత అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్లోని చిత్ర లేఔట్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ లో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి మద్దతుగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హర్షలత మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ పాలనకు చమరగీతం పాడాలని కోరారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుతున్నారని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. మీ పిల్లల బంగారు భవిష్యత్ బాగుండాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు, విద్యార్థులకు వీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో మోసం చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. మహేశ్వరం నియోజవర్గ ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఎస్ఆర్ను భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుచరిత చౌదరి, పద్మారెడ్డి, సుగుణరెడ్డి, రామకృష్ణారెడ్డి, అంజిరెడ్డి, మల్లికారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కే ఎండీఎస్ మద్దతు

### ఎండీఎస్ అధ్యక్షుడు మదిరి నర్సింగ్‌రావు



సోమాజిగూడా/మేజర్ న్యూస్:వర్గీకరణ పేరుతో ఎలక్షన్లు వచ్చిన ప్రతీసారి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్న బీజేపీని మాదిగల సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని మాదిగ దండోరా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మదిరి నర్సింగ్‌రావు మాదిగ అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని దండోరా సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో తాము కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని మాదిగలంతా ఒక్కతాటిపైకి వచ్చి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ దళిత బంధు పేరుతో మాదిగలను నిలువునా మోసం చేసిందని వారి కార్యకర్తలకు మాత్రమే దళితబంధు ఇచ్చి అర్హులైన వారికి మొండిచెయ్యి చూపారని విమర్శించారు. మరోవైపు 100మందికి దళిత బంధు ఇస్తే అందులో 10 మంది కూడా మాదిగ సామాజికి వర్గానికి చెందిన వారు లేరని ఇదెక్కడి అన్యాయయమని ఆయన ప్రశ్నించారు. బీజేపీ ఎన్నికలు వచ్చిన ప్రతీసారి ఓట్ల కోసం వర్గీకరణ అంశాన్ని పైకి తీసుకొస్తూ మోసం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి విజయలక్ష్మి, ఇంజం సాంబయ్య, ఎం. నర్సింహ, జశ్వంత్, సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్‌కే మద్దతు

### తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్ జెఏసి



సోమాజిగూడా/మేజర్ న్యూస్: అధికార బి.ఆర్.ఎస్ పార్టీ తమను సంవత్సరాలుగా మోసం చేసిందని , ముస్లిం డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మినహా అన్ని పార్టీలు మోసం చేశాయని, కాంగ్రెస్ పార్టీ ముస్లిం డిక్లరేషన్ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్ జె ఎ సి వెల్లడించింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జె ఎ సి రాష్ట్ర కన్వీనర్ సయ్యద్ సలీం పాషా మాట్లాడుతూ గత ఐదు నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 17 ముస్లిం డిక్లరేషన్ సంకల్ప సభలను తాము ఏర్పాటు చేశామని బి ఆర్ ఎస్ ప్రభుత్వం తమ సమస్యలను పెడ చెవిన పెట్టిందని, మతోన్మాద బీజేపీ పార్టీ తో బి ఆర్ ఎస్ పార్టీ మైత్రిని ముస్లింలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ మైనార్టీ డిక్లరేషన్ లో ముస్లిం జె ఎ సి ప్రతిపాదిత ఎనిమిది ప్రధాన డిమాండ్లను పొందు పరిచినట్లు, మైనార్టీ సబ్ ప్లాన్ విషయంలో కూడా సానుకూలంగా స్పందించిందని అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లింలు అందరు కాంగ్రెస్ కు ఓటు వేయాలని తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్ జె ఎ సి పిలువునిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జె ఎ సి నాయకులు సైకె బాబా, ప్రొఫెసర్ మహమ్మద్ అన్సారీ, జీనత్ ఫర్ అజ్మీ, యూనస్ పర్వేజ్, నవాజ్, హనీఫ్, అహ్మద్ ఖాన్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అంకుర హాస్పిటల్ గైనకాలజీపై వార్షిక జాతీయ సమావేశం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : స్త్రీ మరియు శిశు సంరక్షణ కోసం ప్రీమియర్ హాస్పిటల్ గా వెలుగొందుతున్న అత్తాపూర్ అంకుర హాస్పిటల్, ' జర్నీ ఇన్ యుటెరో టు సెనెసెన్స్' అనే అంశంపై ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ సదస్సుని నిర్వహించింది. ఈ సదస్సుకు తెలంగాణ వ్యాప్తంగా 200 మంది ప్రాక్టీసింగ్ గైనకాలజిస్టులు హాజరయ్యారు.. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా గాంధీ హాస్పిటల్ ,మెడికల్ కాలేజీ మాజీ ప్రొఫెసర్ డాక్టర్ హేమలత రంగాచారి, ఎండి డిజిఓ పాల్గొన్నారు. ఈ సదస్సుకాన్క్లేవ్‌లోని సమగ్ర ఉపన్యాస శ్రేణి స్త్రీ జననేంద్రియ శాస్త్రంలో తాజా పరిశోధనలు , పురోగతులు మరియు సవాళ్ల గురించి ప్రాక్టీసింగ్ డాక్టర్ లకు తెలియజేయడానికి రూపొందించబడింది అని . ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల మేము సంతోషిస్తున్నాము అని ఆర్గనైజింగ్ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ లక్ష్మీ రత్న ఎం , సీనియర్ ప్రసూతి వైద్యులు మరియు గైనకాలజిస్ట్, అంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ అన్నారు., మహిళల ఆరోగ్య సంరక్షణ సేవలో శ్రేష్ఠత కోసం ఎల్లప్పుడూ ప్రయత్నిస్తున్నాము అని ఈ కార్యక్రమ ముగింపు వేడుకలో సీనియర్ కన్సల్టెంట్ ప్రసూతి మరియు గైనకాలజిస్ట్ డాక్టర్ సి ప్రియంవద రెడ్డి అన్నారు. అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ వున్నం మాట్లాడుతూ, అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ మరియు 9ఎం బై అంకుర లు మహిళలు మరియు పిల్లలకు సమగ్రమైన మరియు కరుణతో కూడిన సంరక్షణను అందించడానికి అంకితం చేయబడ్డాయి. గైనకాలజీ మరియు ప్రసూతి శాస్త్ర నేపథ్యంపై కాన్క్లేవ్ యొక్క తొలి ఎడిషన్ – జర్నీ ఇన్ యుటెరో టు సెనెసెన్స్, విజ్ఞాన మార్పిడికి మరియు ఈ విభాగాలలో తాజా పరిణామాలను పంచుకోవడానికి విశ్వసనీయ వేదికను రూపొందించడానికి నిర్వహించబడింది. రోగులకు మెరుగైన ఫలితాలను అందించడానికి అభ్యాసకుల కోసం తాజా పరిణామాలు మరియు పద్ధతుల గురించి నేర్చుకునే ప్లాట్‌ఫారమ్‌లను రూపొందించట్టానికి మేము నిరంతర ప్రయత్నం చేస్తున్నాము. భాగస్వామ్య మరియు విజ్ఞాన మార్పిడి పరంగా భవిష్యత్తు అవకాశాల కోసం ఎదురుచూస్తున్నాము... అని అన్నారు

# సంక్షేమ పాలన కెసిఆర్‌కే సాధ్యం...

**బిఆర్ఎస్ నేత కురుమయ్య గారి కొండలరావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పాలన అందించడం కేసీఆర్ ప్రభుత్వం బీఆర్ఎస్ కే సాధ్యమవుతుందని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వ్యాపారవేత్త కురుమయ్య గారి కొండలరావు పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ నూతనంగా ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మంగళవారం ముఖ్యఅతిథిగా పాల్గొని కొండలరావు ప్రారంభించారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవితో కలిసి రిక్షా పుల్లర్స్ కాలనీ, రామకృష్ణ నగర్, వెంకటేశ్వర నగర్ 33,34,35 బ్లాకులు వీకర్ సెక్షన్, ఆల్విన్ కాలనీ , మాధవరం కాలనీ ,కమల ప్రసన్న నగర్ కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అరెకపూడి గాంధీ తో కలిసి ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి కరపత్రం అందజేసి బీఆర్ఎస్ పార్టీ (2023) మేనిఫెస్టో ప్రజలకు తెలియజేస్తూ కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీని గెలిపించాలని కోరారు.అదేవిధంగా 34 బ్లాక్ బాపూజీ హై స్కూల్ దగ్గర కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారికి కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, నాయి నేని చంద్రకాంత్ రావు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బండారి లక్ష్మారెడ్డికి మద్దతిచ్చిన స్వశక్తి ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రీన్యూయర్స్ అసోసియేషన్

కాప్రా,మేజర్ న్యూస్ : ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ కుషాయిగూడ లోని స్వశక్తి ఇండస్ట్రియల్ ఎంటర్ప్రీన్యూయర్స్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో, బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి గారు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు. ఈ నేపథ్యంలో అసోసియేషన్ వారు మాట్లాడుతూ, కేసీఆర్ గారి నాయకత్వంలో ఉప్పల్ నియోజకవర్గం చాలా అభివృద్ధి చెందిందని, కేటీఆర్ నాయకత్వంలో ఇండస్ట్రియల్ ఎంటర్ప్రీన్యూయర్స్ కి మంచి సహకారం ఉందని, రాబోయే ఎలక్షన్స్ లో బిఅర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని కోరుకుంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి బండారి లక్ష్మారెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామంటూ తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. అనంతరం 200మంది సభ్యులతో కూడిన తమ అసోసియేషన్ కోసం ఒక కార్యాలయం కావాలంటు, దానికి అనువైన కొంత స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాల్సిందిగా కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ,ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే తప్పకుండా భవన నిర్మాణానికి కృషి చేస్తానని, అందుకు అసోసియేషన్ సభ్యులందరూ తనకు ఓటు వెయ్యడం పాటు, తమ కాలనీ వాసులందరితో కూడా కారు గుర్తుకు



ఓటేపించి ఉప్పల్ నియోజకవర్గంలో తనని భారీ మెజారిటీతో గెలిపించాలని కొరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జీ రావుల శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గొల్లూరి అంజయ్య, పి.పావని రెడ్డి, అసోసియేషన్ ప్రసిడెంట్, వైస్ ప్రసిడెంట్, జనరల్ సెక్రటరీ, ట్రేసేరర్ తో పాటు పలువురు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మాగంటి గోపినాధ్‌కి మద్దతు పలికిన షేక్‌పేటలో గంగ పుత్ర సంఘం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: గంగా పుత్ర సంఘం సబ్యులు అందరు మాగంటి గోపీనాథ్ కి పూర్తి మద్దతు తెలిపి నవంబర్ 30 న కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలుపించుకుంటాం అని ప్రకటించారు. షేక్‌పేట డివిజన్‌లో షేక్‌పేట గ్రామంలో కుల సంఘాన్ని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ కలిశారు. ఇందులో బాగంగా గంగ పుత్ర సంఘ సబ్యులు కలిపి వారి సమస్యలు వివరించారు. ఫిష్ మార్కెట్, ఆర్టీసి బస్సులు, స్మశాన వాటిక మరమ్మత్తులు చేయలని కోరారు. మాగంటి గోపీనాథ్ స్పందించి ఎన్నికలు అవగానే వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గంగా పుత్ర సంగ సబ్యులు అందరు మాగంటి గోపీనాథ్ కి పూర్తి మద్దతు తెలుపుతు నవంబర్ 30 న కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలుపించుకుంటాం అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గంగ పుత్ర సంగ అద్యక్షులు నర్సింగరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదయ్య, కార్యదర్శి నాగరాజు, మత్స్యకార సంఘం అధ్యక్షులు సత్యనారాయణ డివిజన్ అధ్యక్షుడు దుర్గం ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి షకీల్ అహ్మద్, సయ్యద్ సజ్జాద్ ,రాజు, వేణు, రాజ్‌కుమార్, లక్ష్మణ్, శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# మరింత సమర్థవంతంగా బయోఫ్యాక్టర్ బెలోమ్

**– ఆధునీకరించిన ఏంఏఎంఎస్ టెక్నాలజీతో అద్భుత ఫలితాలు**

**– అనావృష్టిలోనూ మెరుగైన పంట దిగుబడి– ప్రపంచ మార్కెట్‌కు ఫోలియర్ న్యూట్రిమేషన్ బెలోమ్ సిరీస్**




హైదరాబాద్, మేజర్ న్యూస్: జీవన ఎరువులు, ప్రాణాధార పోషకాల తయారీలో ఉన్న హైదరాబాద్ కంపెనీ బయోఫ్యాక్టర్ పరిశోధనలో మరో ముందడుగు పడింది. అనావృష్టి, అతివృష్టిలోనూ మెరుగైన పంట దిగుబడి కోసం అత్యంత సమర్థవంతంగా పనిచేసే బెలోమ్ ఫోలియర్ న్యూట్రిమేషన్ సాంకేతికతకు మరింత సామర్థ్యాన్ని జోడించింది. ప్రపంచంలో తొలిసారిగా మెటబోలైట్ అసిస్టెడ్ మైక్రాన్ సైజ్డ్ (ఏంఏఎంఎస్) న్యూట్రిమేషన్ తయారు చేసి బయోఫ్యాక్టర్ ఇప్పటికే విజయవంతంగా విక్రయిస్తోంది. ఆధునీకరించిన బెలోమ్ ఉత్పాదనపై దేశవ్యాప్తంగా సాగించిన పరిశోధనలలో అద్భుత ఫలితాలు వచ్చాయని బయోఫ్యాక్టర్ బ్రాండ్ ను ప్రమోట్ చేస్తున్న బయోఫ్యాక్ ఇన్‌పుట్స్ ఫౌండర్, సీఈవో ఎల్ఎన్ రెడ్డి వెల్లడించారు. మొక్కకు కావలసిన 13 రకాలైన ప్రాణాధార పోషకాలు ఏంఏఎంఎస్ విధానంలో ప్రత్యేకించి తయారు చేశామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న రైతులకు ఆధునీకరించిన బెలోమ్ సిరీస్ ఉత్పాదనలను చేరవేరుస్తామని ఎల్ఎన్ రెడ్డి చెప్పారు. బయోఫ్యాక్టర్ పరిశోధన, అభివృద్ధి విభాగం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైంటిఫిక్, ఇండస్ట్రియల్ రిసర్చ్‌కు (డీఎస్ఐఆర్) నుంచి ధ్రువీకరణ ఉంది. ఫోలియర్ న్యూట్రిమేషన్ టెక్నాలజీతో బయోఫ్యాక్టర్ తయారు చేసిన బెలోమ్ ఉత్పాదనను ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్షకు పైచిలుకు రైతులు వినియోగిస్తున్నారని ఎల్ఎన్ రెడ్డి వెల్లడించారు. దేశవ్యాప్తంగా వివిధ వ్యవసాయ భూముల్లో వరి, మొక్కజొన్న, టమాట, వంకాయలు, బంతి, మిర్చి, పత్తి వంటి పంటలపై పరిశోధనలు జరిపామని చెప్పారు. 650 మంది ఉద్యోగులతో పాటు దేశవ్యాప్తంగా 3,500 పైచిలుకు డీలర్ నెట్‌వర్క్ ఉంది. ప్రోబయాటిక్స్ విభాగంలో 35 ప్రొప్రైటరీ స్ట్రెయిన్స్‌తోపాటు నానో టెక్నాలజీలో ఎనిమిది పేటెంట్లను సొంతం చేసుకుంది.

# మధుమేహానికి ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ మంచిది

హైదరాబాద్ మేజర్ న్యూస్ : మన బిజీ షెడ్యూల్‌ల మధ్య మన ఆరోగ్యానికి సరైన ప్రాధాన్యత ఇవ్వనందున ప్రస్తుత జీవనశైలి మరియు పని ఒత్తిడి మన శరీరాన్ని దెబ్బతీస్తుంది. ఇది మధుమేహం, రక్తపోటు, ఊబకాయం మొదలైన అనేక జీవనశైలి సంబంధిత వ్యాధులను ప్రేరేపిస్తుంది. వీటిలో చాలా వరకు మన జీవనశైలి మరియు ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడం ద్వారా నివారించవచ్చు అని . ఆహారాన్ని వండడానికి ఉపయోగించే వంట నూనె యొక్క సరైన పరిమాణం మరియు వేరియంట్‌ను ఎంచుకోవడం అనేది చేయవలసిన మార్పులలో ఒకటి. అని డయాబెటిక్ డైట్‌లో ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ నువాడినప్పుడు దాని ప్రత్యేకమైన పోషక కూర్పు కారణంగా వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ లో వై –ఓరైజనాల్, టోకోఫెరాల్స్, టోకోటోరియనాల్స్ మరియు డైటరీ ఫైబర్ వంటి కొన్ని ఫంక్షనల్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. . రైస్ బ్రాన్ ఆయిల్ లో ప్రయోజనకరమైన అంశాలను కలిగి ఉన్నప్పటికీ, ఇది ఇతర నూనెల వలె క్యాలరీలను అధికంగా కలిగి ఉంది. పరిమిత పరిమాణంలో వాడటం వల్ల ఆరోగ్యకరమైన కేలరీల తీసుకోవడంలో సహాయపడుతుంది మరియు మధుమేహం అదుపులో ఉంచుకోవడం సాధ్యమవుతుంది. ఒమేగా–3 కొవ్వు ఆమ్లాలు, మెగ్నీషియం మరియు యాంటీఆక్సిడెంట్లు వంటి నిర్దిష్ట పోషకాలను కలిగి ఉన్న కొన్ని ఆహారాలు కూడా ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడానికి దోహదం చేస్తాయి. అయినప్పటికీ, వ్యక్తిగత ప్రతిస్పందనలు కారణంగా ఆహార ప్రాధాన్యతలు మారవచ్చు. మొత్తం శ్రేయస్సు కోసం, ఒక అంశంపై మాత్రమే దృష్టి పెట్టడం కంటే, సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, బరువు నిర్వహణ, తగ్గిన ఒత్తిడి మరియు తగినంత నిద్ర వంటివి మొత్తం ఆరోగ్యకరమైన జీవనశైలికి కీలకం మరియు వాటిని పరిగణనలోకి తీసుకోవడం చాలా అవసరం అని జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సేల్స్, మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి. చంద్ర శేఖర రెడ్డి అన్నారు.

# ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేశాం, నియోజకవర్గాన్ని అగ్ర స్థానంలో నిలిపాం

## -బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్





సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ ప్రజల సమస్యల పరిష్కారానికై పూర్తి అవగాహనతో ప్రణాళికా బద్ధంగా వ్యవహరించామని, ఫలితంగా పదేళ్ళ వ్యవధిలోనే ఎన్నో సమస్యలు పరిష్కరమయ్యాయని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సీతాఫలమండి డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ సామల హేమతో కలిసి మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీతాఫలమండి ప్రాంతం రూపాన్ని మార్చిన ఘనత తమ ప్రభుత్వానిదే అని అన్నారు. సీతాఫలమండి లో జూనియర్, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయడంతో పాటు వాటికి రూ.30 కోట్లతో కొత్త భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. వార్డ్ కార్యాలయం, ఫంక్షన్‌హాల్స్ నిర్మాణ పనులు తమ హయాంలో చేపట్టామని తెలిపారు. సికింద్రాబాద్ పరిధిలో మంచి నీటి సమస్యలు, సివరేజి సమస్యలు పరిష్కారం అయ్యాయి. గతంలో తొలుత సికింద్రాబాద్‌కు కృష్ణ జలాలను మళ్ళించే ప్రాజెక్ట్ ను 2006లో చేపట్టామని, 2014 జూన్ నాటికి సికింద్రాబాద్‌కు 55 ఎంఎల్‌డి సామర్థ్యం కలిగిన నీటిని సరఫరా చేసే పరిస్తితి ఉండేదని, దాని సామర్థ్యం ప్రస్తుతం 18 ఎంఎల్‌డీలకు అదనంగా సుమారు 73 ఎల్ఎల్‌డీలకు చేరిందని తెలిపారు. 12254 మందికి ఒక్క రూపాయి కనెక్షన్‌లను అందిస్తున్నామని తెలిపారు. 2014 జూన్ నాటికి 38912 కనెక్షన్‌లు ఉండగా, వాటి సంఖ్యా 43319కు చేరిందని తెలిపారు. 20 కిలో లీటర్ల నెలసరి ఉచిత మంచి నీటి సరఫరా పథకంలో భాగంగా ఏకంగా 26437 మందికి ఉచిత నీటి సరఫరా చేపడుతున్నామని, పైగా తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి సికింద్రాబాద్ పరిధిలో అడ్డగుట్ట, తార్నాక, మెట్టుగూడ, సీతాఫలమండి, బౌద్ధనగర్ డివిజన్‌ల పరిధుల్లోని వివిధ కాలనీలు, బస్తీలు, ఇతరత్రా కేంద్రాల్లో కలిపి సుమారు 180 పవర్ బోరింగ్‌లను ఏర్పాటు చేసామని తెలిపారు. సీతాఫలమండిలోని తమ కార్యాలయం రోజు ప్రజలకు సేవలు అందించేలా జాగ్రత్తలు తీసుకొన్నామని, తాము సైతం నిత్యం కార్యాలయంలో అందుబాటులో ఉన్నామని తెలిపారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డితో పాటు కార్పొరేటర్ సామల హేమ, నాయకులు పాల్గొన్నారు. ఎరుకల బస్తీ, టీఆర్‌టీ క్వార్టర్స్, బీదల బస్తీ, సీతాఫలమండి ప్రాంతాల్లో పర్యటించారు.

# చామకూర మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**- నియోజకవర్గ ఇంచార్జి చామకూర మహేందర్‌రెడ్డి, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ - 8వడివిజన్‌లో ఇంటింటా ప్రచారం చేసిన పద్మశాలీ సంఘం ప్రతినిధులు, నాయకులు**





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి చామకూర మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి చామకూర మహేందర్‌రెడ్డి, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌లు ఓటర్లను కోరారు. మంగళవారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో పద్మశాలీ సంఘం ప్రతినిధులతో కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తూ ఈనెల 30వ తేదిన నిర్వహించనున్న ఎన్నికల్లో చామకూర మల్లారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. దేశంలోనే నంబర్ 1 స్థాయిలో నిలబెట్టిన కేసీఆఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవల్సిన బధ్యత ప్రతి ఓటరుపై ఉంద న్నారు. జవహర్‌నగర్ అభివృద్ధికి మల్లారెడ్డి ఎంతో శ్రమించారన్నారు. కొట్లలో నిధులు తీసుకవచ్చి జవహర్‌నగర్ ప్రాంతాన్ని మంచి పట్టణంగా తయారుచేశారని గుర్తుచేశారు. రెండో సారి ఆశ్వీర్వదించి గెలిపిస్తే జవహర్‌నగర్ మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. మంత్రి మల్లారెడ్డి గెలుపుకు పద్మశాలీలు మద్దతు తెలుపుతూ ప్రచారం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు పాము బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి ముకుందం, వర్కింగ్ ప్రెసిడెంట్ రేగోటి సురేష్, కోశాధికారి శివరాములు, కందగట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సుంచు సిద్దిరాములు, కొమటిశాలి కృష్ణ, పాము భాస్కర్, బొమ్మ రమేష్, వీరబత్తిని నర్సింలు, కొమాకుల రాజు, ఇప్పలపల్లి కమలాకర్, బాషం శేఖర్, ఉదయ్, నాయకులు రావుల కృష్ణపటేల్, కేకేచారి, మహిళలు పాల్గోన్నారు.

# భవిష్యత్ తరాల కోసం బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తామంటున్న సీనియర్ సిటిజన్స్

## - బిఎల్ఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలిపిన సీనియర్ సిటిజన్స్




ఉప్పల్ మేజర్ న్యూస్ :ఉప్పల్ డివిజన్ లోని సూర్యనగర్ కమ్యూనిటీ హాల్లో గోల్డెన్ బోర్డ్స సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారు ఎర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు తమ కాలనీలోని పలు సమస్యల గురించి విన్నవిస్తూనే, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ చాలా అభివృాఎద్ధి చెందిందన్నారు. ఒకప్పటి తెలంగాణకు ఇప్పటి తెలంగాణకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి అయితే భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తనకు మద్దతు తెలిపిన అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. తన దృాఎష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటినీ ఎన్నికల తర్వాత పూర్తి చేస్తామంటూ, అందుకు ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని బండారి లక్ష్మారెడ్డి కోరారు.

# తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ వెంటే మాదిగ సామాజిక వర్గం : మాదిగ హక్కుల దండోరా



సోమాజిగూడా/మేజర్ న్యూస్:ఎస్ సి వర్గీకరణ పేరుతో మందకృాఎష్ణ ను అడ్డుపెట్టుకొని మాదిగల ఓట్లు కొల్లగొట్టాలని బీజేపీ మోసం చేస్తుందని, ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ వెంటే మాదిగ సామాజిక వర్గం ఉంటుందని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కొంగర శంకర్ మాదిగ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణ కోసం మూడు దశబ్దాలుగా పోరాటం చేస్తున్నామని,మాదిగలకు బి ఆర్ ఎస్ ప్రతీ విషయంలో అన్యాయం చేస్తుందని, అరకొర దళిత బంధు లాంటి పథకాలతో కెసిఆర్ మోసం చేశారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే వైస్సార్ హయాంలో మాదిగలకు న్యాయం జరిగిందని,కాంగ్రెస్ తమ మేనిఫెస్టో లో మాదిగ రిజర్వేషన్ అంశం జత చేర్చారని,కాంగ్రెస్ మినహా అన్ని మిగతా పార్టీలు కమిటీ ల పేరుతో కాలయాపన చేస్తున్నారని అందుకే కాంగ్రెస్ పార్టీ కే ఈ ఎన్నికలలో మద్దత్తు తెలువుతామన్నారు.ఎన్నికలు వచ్చినప్పుడే మాదిగలు ఆయా పార్టీలకు గుర్తుకు వస్తున్నారా అని ప్రశ్నించారు.మూడెకరాల భూమి ఇస్తానని, ముఖ్యమంత్రి పదవి ఇస్తానని అది పక్కన పెట్టి దళిత బంధు అని కెసిఆర్ ఇలా మోసం చేయడం మాదిగలు గమనిస్తున్నారు.ఆర్డినెన్స్ తెచ్చి వర్గీకరణ చేస్తే బీజేపీ కి మద్దత్తు పలుకుతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు సురేందర్ మాదిగ,రాజనర్సు, శ్యామ్,ప్రకాష్,రమేష్ మాదిగ పాల్గొన్నారు.

# ప్రజలకు మేలుచేసే మాధవరం కృష్ణారావును గెలిపిద్దాం

**కూకట్ పల్లి పూల పండ్ల కూరగాయలం మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గంలో మాధవరం కృాఎష్ణారావు చేసినటువంటి అభివృాఎద్ధి కార్యక్రమాలే ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపిస్తారని కూకట్ పల్లి నియోజకవర్గ బిజినెస్ సెల్ అధ్యక్షుడు సత్తిబాబు తెలిపారు.కూకట్ పల్లి నియోజకవర్గ బిజినెస్ సెల్ అధ్యక్షుడు చిట్టాల సత్తిబాబు పర్యవేక్షణలో పూలు, పండ్లు, కూరగాయల మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వారికి వివరించారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు కూకట్ పల్లి నియోజకవర్గంలో సుపరిపాలన అందాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అభివృాఎద్ధియే నిదర్శనం అని అన్నారు. కూకట్ పల్లిలో ప్రస్తుతం ఏర్పాటు చేసిన రైతు బజార్ తో రైతులకు, వినియోగదారులకు, విక్రయాదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నిర్మాణం చేయడం జరిగింది వెల్లడించారు. కూకట్ పల్లి లో ఇలానే అభివృాఎద్ధి కొనసాగలి అంటే మాధవరం కృాఎష్ణారావును గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు తో పాటు కూకట్ పల్లి రైతు బజార్ డైరెక్టర్స్, మార్కెట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.బీ కాలనీ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



కాప్రా,మేజర్ న్యూస్ :హెచ్.బీ కాలనీ డివిజన్ లోని ఆర్యవైశ్య సంఘం నాయకులతో పాటు జనసేన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోగా... అందరికీ పార్టీలో సముచిత గౌరవం దక్కేలా చూసే బాధ్యత తనదేనని, పార్టీ కోసం కష్టపడాలని వారిని పరమేశ్వర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని చిత్తుగా ఓడించండి

**ఎల్బీ నగర్ నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థుల ఫోరమ్ నేత మంచాల శ్రీకాంత్**



అంబర్‌పేట, మేజర్‌న్యూస్‌: ప్రజా సమస్యలు గాలికొదిలేసి ఊసరవెల్లి ల రంగులు మారుస్తూ కాంగ్రెస్ పార్టీ నుండి గెలసి బిఆర్ఎస్ కు అమ్ముడు పోయిన ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ను చిత్తుగా ఓడించాలని ఎల్బీ నగర్ నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థుల ఫోరమ్ నేత మంచాల శ్రీకాంత్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎల్బీ నగర్ నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థుల ఫోరమ్ నేతలు షణ్ముఖ చారి, వై. జోత్స్నా రాణి, అయ్యల సోమయాజులు నాగ శ్రీనివాస్, కోడూరు రవి, నౌకట్ బాలకీర్తి రాణి లతో కలసి మంచాల శ్రీకాంత్ మాట్లాడుతూ సొంత ప్రయోజనాలు తప్ప ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ఎల్బీ నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి చేసింది శూన్యం అని, ఒక్క ఎల్బీ నగర్ చౌరస్తా ప్రధాన రహదారి తప్ప నియోజకవర్గం అభివృద్ధి చేసింది ఏమిలేదని, తొంబై శతం రోడ్లన్నీ గుంతలు, గతుకులు తో దర్శనమిస్తున్నాయని, కమిషన్ లు దండుకొని కాలనీల్లో నాసి రకం రోడ్లు వేయించడం వల్ల పెద్ద పెద్ద పగుళ్లు ఏర్పడి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ, మంచి నీరు వంటి కనీస సౌకర్యాలు అందాకా కాలనీల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మురికి వాడల్లో నేటికీ ఇళ్ల ముందునుంచే మురికి నీరు ప్రవహిస్తూ ఉంటుందని చెప్పారు. తమ కష్టాల గురించి ఎల్బీ నగర్ నియోజకవర్గం ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి పట్టించుకోడని అయన ఆరోపించారు. అత్యంత అవినీతిపరుడు, రాజకీయ మోసకారి, కమిషన్ ల కింగ్ సుదీర్ రెడ్డి ను చిత్తుగా ఓడించి, నిజాయతి పరుడు, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకున్ని ఎమ్మెల్యే గా గెలిపించాలని ఎల్బీ నగర్ నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థుల తరఫున మంచాల శ్రీకాంత్ ప్రజలకు అభ్యర్థించారు.

## ఇతర పార్టీల నుండి బిజెపిలోకి ఆగని చేరికలు

**-బిఆర్ఎస్‌ను ఇంటికి సాగనంపటానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు**

**-ఎల్బీనగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో హరిజన బస్తీ సిద్దార్థ స్కూల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ ప్రజలు భారీగా తరలివచ్చి బిజెపికి మద్దతు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలనకు ఆకర్షితులై బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి సమక్షంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు గుమ్మడవెల్లి సాయి కిరణ్, బాలకృష్ణ, వెంకటేష్, సాయిచరణ్ యాదవ్, శివ యాదవ్, నందు, పార్వతి, ఇతర పార్టీ నాయకులు భారీగా చేరారు. ఈసారి ఎన్నికల్లో బీజేపీ గెలుపుకోసం అందరం కలిసి పనిచేస్తామని వారు హామీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సామ మాట్లాడుతూ అధికార పార్టీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని, ఇక టిఆర్ఎస్ ని ఓడించడమే ధ్యేయంగా ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ప్రజారాజ్యకపాలన బిజెపితోనే సాధ్యమని ప్రజలు గమనించారని ,స్వచ్ఛంగా పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. బీజేపీ వస్తే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు వస్తాయి, బెదిరింపు రాజకీయాలు కాకుండా నిజాయితీ విలువలతో కూడిన రాజకీయం బీజేపీతో నే సాధ్యం అన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్ :ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి గారి గెలుపు కొరకు చర్లపల్లి డివిజన్ ఆఫీసర్స్ కాలనీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ . ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ పార్టీ మేనిఫెస్టో మరియు కేసీఆర్ గారు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అందర్నీ కలుపుకుంటా, ఆదర్శవంతమైన పాలన అందిస్తా

**- జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రచారంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్,**

**- ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్**





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తాను గెలిస్తే జూబ్లీహిల్స్ సంపూర్ణ అభివృద్ధి కి కట్టుబడి ఉంటానని, అందర్నీ కలుపుకొని ఆదర్శవంతమైంది పాలనా అందిస్తానని జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో బోరబండ లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్ తో కలిసి మంగళవారం పర్యటించారు. పేరుకు జూబ్లీహిల్స్ అయినా అభివృద్ధి నోచుకోవఫామ్ లో వెనుకబడి ఉందని, ఎన్నో ప్రాంతాలు సమస్యలతో సతమతం అవుతున్నాయని, జూబ్లీహిల్స్ అభివృద్ధి కి అందరి సహకారం తో ముందుకు వెళ్తానన్నారు. అహంకారం తో కూరుకుపోయిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులని గద్దె దించాల్సిన సమయం వచ్చిందని, రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ గా మార్చిన బిఆర్ఎస్ కి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బీసీ బందు, మైనారిటీ బందు, పథకాలను బిఆర్ఎస్ బంధు లాగా బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలకు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు. వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుందని, అవినీతి తో కూరుకుపోయిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులని గద్దె దించాల్సిన సమయం వచ్చిందని, ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్ మాట్లాడుతూ ..ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల తెలంగాణగా చేసింద్రు అని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఇస్తామని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అవకాశం ఇస్తే.. ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాం : కొలన్ శ్రీనివాస్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : అవకాశం ఇస్తే.. ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని, బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన పట్ల పట్ల ప్రజలు విసుకు చెందారని, ప్రజలు కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నారని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ప్రతిరోజు పాదయాత్రలో పాల్గొని పార్టీ కార్యాలయాలను ఓపెన్ చేస్తూ కార్యకర్తల్లో చైతన్యం నింపుతూ ముందుకు సాగుతున్నారు. బాలాజీ హిల్స్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి కొలన్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఉన్న సమస్యలను తను దగ్గర ఉండి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మన సమస్యలను శాశ్వతంగా పరిష్కరించుకోవాలంటే, ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కాంగ్రెస్ కు ఓటేసి గెలిపించాలని కోరారు. ఆ తర్వాత ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1లో కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆ కాలనీకి చెందిన దేవదాస్, దినేష్, ఉమేష్, సీమాన్ సామ్దాస్, సంతోష్ వీరితోపాటు భారీ సంఖ్యలో కాలనీవాసులు పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ పాదయాత్రలో జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు పలుకుతూ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూలకంటి లక్ష్మారెడ్డి, ఇంద్ర, మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, క్రాంతి కె.ఎస్.ఆర్ సైన్యం భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పి. విజయా రెడ్డికి టీడీపీ పూర్తి మద్దతు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయా రెడ్డికి టీడీపీ నియోజకవర్గ నాయకులు పూర్తి సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా మంగ ళవారం ఎన్టీఆర్ ఘాట్ వద్ద టీడీపీ నేతలతో కలసి విజయరెడ్డి ఎన్టీఆర్ కు నివాళులు అర్పించారు. నియోజకవర్గం టీడీపీ సమన్వయ కమిటీ సభ్యులు, గత మునిసిపల్ ఎన్నికల్లో టీడీపీ తరవున కార్పొరేటర్లు గా పోటీ చేసిన నాయకులు బాలాజీ గోస్వామి, పి.వంశీకృష్ణ, నల్లెల కిషోర్, ప్రవీణ్, నరసింహ, శ్రీనివాస్ నాయీ తదితరులు ఎన్టీఆర్ ఘాట్ సాక్షిగా కాంగ్రెస్ కు, దివంగత మాజీ సి ఎల్ పి నేత పి. జనార్దనరెడ్డి కుమార్తె విజయరెడ్డి గెలుపుకు తెలంగాణ టిడిపి పార్టీ తరవున కృషి చేస్తామని ప్రకటించారు. ఎన్నికల్లో విజయా రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. ఎన్టీఆర్, పీజేఆర్ ల మాదిరిగా ఆమె కూడా మంచి పేరు తెచ్చుకోవాలని బాలాజీ గోస్వామి కోరారు. విజయరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో టీడీపీ వర్గాల మద్దతు తమకెంతో కీలకమని, ఎన్టీఆర్, పీజేఆర్ లు ప్రజల కోసం శ్రమించారని, వారి అడుగుజాడల్లో నడుస్తున్న తనకు టీడీపీ శ్రేణుల మద్దతు ఎంతో ఉపకరిస్తుందన్నారు. అందరిని కలుపుకు పోతూ టీడీపీ నాయకుల సూచనల మేరకు ప్రజల్లోకి వెళ్తామని, ఖైరతాబాద్ నియోజకవర్గ అభివృద్దే తమ ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు

## మెట్రో రైల్లో ప్రచారం నిర్వహిస్తున్న మధు యాష్కీ గౌడ్



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: వినూత్న ప్రచారానికి తెరలేపిన టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్. సాధారణ ప్రజల్లో ఒకడిగా కలిసిపోయి ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ నుండి మంగళవారం ప్రయాణం చేసి ప్రయాణికులతో పలు విషయాలపై చర్చించారు. ఐటి ప్రొఫెషనల్స్, ఇతర ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారస్తులతో మాట్లాడి మంచి చెడు తెలుసుకున్నారు.మెట్రో ప్రాజెక్టు 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది అని, నేడు నగరవాసులకు ట్రాఫిక్ కష్టాలు తగ్గించడమే కాకుండా సమయాన్ని కూడా ఆదా అయిందని, కాంగ్రెస్ పార్టీ విజనరీ పార్టీ అని, ఏ ప్రాజెక్టు రూపొందించిన భవిష్యత్ తరాలకు బ్రహ్మాండంగా ఉపయోగపడేలా కలకాలం నిలిచేలా ఉంటుందని మధు యాష్కీ ప్రయాణికులకు వివరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన రెండేళ్లకి ప్రమాద దశకు చేరిందని, నెహ్రూ హయాంలో కాంగ్రెస్ కట్టిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇప్పటికి చెక్కుచెదరలేదని అది కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిబద్ధత అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రజాధనం విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తూ, కమిషన్లు, కాంట్రాక్టులు అంటూ తెలంగాణలో విధ్వంసం సృష్టించారని విమర్శించారు. భవిష్యత్తు తరాల నిధిని కాపాడేది కాంగ్రెస్ పార్టీ ఒకటే అని, ప్రజలు విశ్వాసముంచి మీకోసం మీ పిల్లల భవిష్యత్తు కోసం ఈసారి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేయాలని మధు యాష్కీ కోరారు.

# ఓటమి భయంతోనే కేటీఆర్ నిరుద్యోగుల జపం

## -హాలీవుడ్ నటులను మించిన స్థాయిలో కేటీఆర్ నటన -ఎల్బీనగర్ బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే తొమ్మిదేళ్లలో గుర్తుకు రాని నిరుద్యోగులు బీఆర్ఎస్ నాయకులకు ఇపుడు గుర్తుకు వచ్చారని ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి మండిపడ్డారు. మంగళవారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో ఎమ్మెల్సీ ఏవిఎన్‌రెడ్డి, కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తో కలిసి సామ రంగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు హాలీవుడ్ నటులను మించిన స్థాయిలో బీఆర్ఎస్ నాయకులు అనేక డ్రామాలాడుతున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ యువతను నిర్వీర్యం చేసిందన్నారు. ఇన్నాళ్లు గుర్తుకు రాని జాబ్ క్యాలెండర్ ఇప్పుడు గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. టిఎస్‌పిపిఎస్సీని ప్రక్షాళన చేస్తామని కేసీఆర్ పేర్కొనడం బీఆర్ఎస్ ప్రభుత్వం అవకతవకలకు పాల్పడిందనడానికి నిదర్శనమన్నారు. ఎన్నికల ముందు కేటీఆర్ డ్రామాలు తారాస్థాయికి చేరాయన్నారు. పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలను నట్టేట ముంచిన కేటీఆర్ నంగనాచి మాటలను నిరుద్యోగులు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. 2018 ఎన్నికల హామీలనే నెరవేర్చని కేసీఆర్ ప్రభుత్వం యొక్క 2023 మెనిఫెస్టోను ప్రజలు నమ్మే స్తితిలో లేరని సామ రంగారెడ్డి పేర్కొన్నారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎల్బీనగర్ ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని ఈ ఎన్నిక ల్లో కూడా మళ్లీ ఆ తీర్పే పునరావృతం అవుతుందన్నారు.

కేసీఆర్ కుటుంబం పాలిట అంకుశం బిజెపి ః ఎమ్మెల్సీ ఏవిఎన్‌రెడ్డి నిరంకుశ కుటుంబ, గడీల పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగి వేసారి పోయారని టీచర్స్ ఎమ్మెల్సీ ఏవియన్‌రెడ్డి అన్నారు. డిసెంబర్ 3న తెలంగాణ ప్రజలు కేసీఆర్ కుటుంబం



కబంద హస్తాల నుండి బయట పడతారన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బీఆర్ఎస్‌ను తరిమికొట్టడం తథ్యమని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.

హత్య చేసి సంతాపం వ్యక్తం చేసిన చందంగా కేటీఆర్ తీరు ః కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ తీరు హత్య చేసి సంతాపం వ్యక్తం చేసిన చందంగా ఉందని మండి పడ్డారు. కేసీఆర్ కుటుంబానికి నిరుద్యోగుల ఉసురు తగులుతుందన్నారు. ఉద్యోగం లేదనే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న యువతి పట్ల అవాకులు, చవాకులు పేలిన కేటీఆర్ ఆ తర్వాత అధికార బలంతో తిమ్మిని బమ్మి చేశాడన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని డ్రామాలు ఆడినా విజ్ఞులైన ఎల్బీనగర్ ప్రజలు ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధి కోసం బిజెపిని గెలిపిస్తారని మొద్దు లచ్చిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజిరెడ్డి, రఘురామ్‌నేత, శంకరయ్యగౌడ్, విష్ణువర్ధన్‌రావు, శరత్‌కుమార్, సందీప్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, పవన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రవిశంకర్, శ్రీధర్‌రావు, చందు, శివశంకర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకట్రాంరెడ్డి, రమేష్, నారాయణ, సురేష్‌కుమార్, భరత్, ప్రేమ్, భాను, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## 'గెలిచేది బీఆర్ఎస్ ముఠాగోపాలే'-ముఠా జయసింహ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃముషీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్యే ముఠాగోపాల్ విజయం ఖాయమని బీఆర్ఎస్ యువనేత ముఠాజయసింహ పేర్కొన్నారు.రాంనగర్ లో విలేకరుల సమావేశంలో ముఠాజయసింహ మాట్లాడారు.సీనియర్ జర్నలిస్టు ఎ.నరసింగ్‌రావు మృతికి సంతాపం తెలిపారు.జర్నలిస్టులతో కలసి 5నిమిషాలు మౌనం పాటించి నరసింగ్‌రావు నివాళులు అర్పించారు.అన్నిసర్వేల్లో ముషీరాబాద్ బీఆర్ఎస్‌దేనని తెలుపుతున్నాయన్నారు.గంగపుత్రులకు కావాల్సినంత సహాయం చేసామన్నారు. గంగపుత్రులు బీఆర్ఎస్ వైపే నని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో సంపూర్ణంగా అమలు చేసామన్నారు.ముస్లీంలు తమ వైపే ఉన్నారన్నారు. బీజేపీ గత ఎన్నికల్లో మూడోస్థానంలో ఉందని ఇప్పుడు అది రెండోస్థానం కోసం ముందున్నదని అన్నారు.ప్రతిపక్షాలది రెండో స్థానమేనని అన్నారు. బీఆర్ఎస్ గెలుపుఖామయన్నారు. సంక్షేమపథకాల లబ్దిదారులే బీఆర్ఎస్ విజయానికి కీలకమన్నారు.ప్రతిపక్షాలకు క్యాడర్ లేదన్నారు. అద్దెకు తెచ్చుకున్న వారి క్యాడర్‌తో ఓట్లు రాలవన్నారు. ముషీరాబాద్ అడ్డా ముఠాగోపాల్‌దేనని అన్నారు. అన్నిడివిజన్లలో బీఆర్ఎస్ దే మెజార్టీ అన్నారు. ఇంటింటి ప్రచారం,పాదయాత్రల్లో ప్రజల స్పందన తమ వైపే అన్నారు.మీడియా ఇన్‌ఛార్జ్ ఎం.ప్రభాకర్‌తో పాటు గుప్త ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

## హిందుత్వ వాదిని - ధర్మ పరిరక్షకుడిని

# అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి

- సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి
- ఎల్బీనగర్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి పోచంపల్లి గిరిధర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃయువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉంది, కానీ పాలక ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ అవకాశాలు ఉన్నా కూడా ప్రభుత్వం ఆ దిశగా పయనించకుండా నిరుద్యోగ యువతను మోసం చేస్తుందని ఎల్బీనగర్ నియోజకవర్గం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి పోచంపల్లి గిరిధర్ ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు యువత నైపుణ్యాన్ని బట్టి వారికి శిక్షణ ఇచ్చే అవకాశాలు కల్పించి ఉద్యోగాలు అందించే అవసరం ఉందని అందుకు తాను సిద్దంగా ఉన్నానని గరిదర్ హామీ ఇచ్చారు. నిరుద్యోగ యువతకు శిక్షణ ఇప్పించి దేశ, విదేశాలలో ఉన్న తన మిత్రులు, శ్రేయోభిలాషుల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత తీసుకుంటానన్నారు. నియోకవర్గంలో ఉన్న బస్తీ దవాఖానాల్లో వైద్యుల సదుపాయం లేదని, తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే బస్తీ దవాఖానాల్లో సరైన వైద్య సేవలు అందించే విధంగా కృషి చేస్తానన్నారు. నగరంలోని బంజాహిల్స్, జూబ్లిహిల్స్‌లలో మాదిరిగా ఎల్బీనగర్‌లో ఉన్న ప్రాపర్టీ టాక్స్‌లను తగ్గించే విధంగా ప్రభుత్వంతో కొట్లాడతానని ఎల్బీనగర్ నియోజకవర్గంలో పుట్టి పెరిగిన వాడిగా విద్యావంతుడిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడగలిగే వాడిగా తన సింహం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని పోచంపల్లి గిరిధర్ విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్, తెలంగాణను అంధకారంలోకి నెట్టాలని చూస్తుంది



కాప్రా,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ, కర్ణాటకలో అవలంభించిన విధానాన్నే, తెలంగాణలో కూడా అమలు చేసి, ఉచిత విద్యుత్ పేరుతో తెలంగాణ ప్రజలను నమ్మించి, అంధకారంలోకి నెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా రాదని ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఎద్దేవ చేశారు. ఈ మేరకు చర్లపల్లి డివిజన్ లో, తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృాఎద్ధిని, కేసీఆర్ భరోసా మేనిఫెస్టోను వివరిస్తూ విస్తృఎతంగా ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలో ఉదయం 5:30నిముషాలకు పద్మశాలి టౌన్షిప్ లో మార్నింగ్ వాకర్స్ ని కలిసి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. అనంతరం వైష్ణవి ఎంక్లేవ్ లో బ్యాడ్మింటన్ ప్లేయర్స్ ని కలిసి, తెలంగాణలో స్పోర్ట్స్ కి కేసీఆర్ ఎంత ప్రాధాన్యత ఇచ్చారో తెలియజేసారు. అలాగే అంజనా క్లాసిక్ గేటెడ్ కమ్యూనిటీ వారిని కలిసి కాంగ్రెస్ నాయకులు గృాఎహజ్యోతి పేరుతో 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తామంటూ మాయమాటలు చెప్తున్నారని, వాటిని నమ్మి మోసపోవద్దంటూ వేడుకున్నారు. తెలంగాణలో 24 గంటల కరెంట్ కొనసాగాలంటే, అభివృాఎద్ధిలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా నిలవాలంటే, కేసీఆర్ గారి నాయకత్వాన్ని గెలిపించాలని, మూడవసారి ముఖ్యమంత్రిని చెయ్యాలని, అందుకు ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినూత్న మార్కెటింగ్ కార్యక్రమాలతో ముందుకెళ్తున్న అడ్వాంటెక్ వీల్స్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మన్నికైన, విశ్వసనీయమైన, సురక్షితమైన అధిక-నాణ్యత, ప్రీమియం అల్లాయ్ వీల్స్ తో ప్యాసింజర్ కార్ల కోసం భారతీయ విక్రయానంతర విభాగంలో విక్రయాలు చేయడం భారతదేశంలో ఎప్పుడూ పెద్ద సవాలుగా ఉంటోంది. దిల్లీకి చెందిన అడ్వాంటెక్ వీల్స్ ప్రై.లి. వినియోగదారులకు వినూత్నమైన, భవిష్యత్ శ్రేణి ప్రీమి యం ఫ్లో-ఫోర్జ్డ్ వీల్స్ ను అందించడానికి అనేక ప్రత్యేకమైన కార్యక్రమాలను ప్రారంభించింది. తన వెబ్‌సైట్ ..www.advantecwheels.comప్రారంభించడంతో, దేశవ్యాప్తంగా బలమైన పంపిణీదారు /రిటైల్ నెట్‌వర్క్ తో పాటు సంభావ్య కస్టమర్‌లు తమకు నచ్చిన అనేక రకాల చక్రాలను కొనుగోలు చేసేందుకు వీలు క ల్పించాలని, నిర్ధారించాలని కంపెనీ భావిస్తోంది. తమ కంపెనీ మార్కెటింగ్, విక్రయ వ్యూహాలపై అడ్వాంటెక్ వీల్స్ ప్రై.లి సహ వ్యవస్థాపకుడు శ్రీ జస్నీత్ సిం గ్ ఇలా వ్యాఖ్యానించారు. మార్కెట్ డిమాండ్‌లో 50% పైగా దిగుమతి చేసుకున్న చక్రాల ద్వారా అందించబడుతుందనే వాస్తవం మాకు తెలుసు. దీంతో కొనుగోలుదారులకు ఎలాంటి ఎంపిక లేదా ప్రత్యామ్నా యం ఉండడం లేదు! ఈ భారీ దిగుమతితో, మా సంప్రదాయ బి2బి పంపిణీ నెట్‌వర్క్ తో పాటు మా వెబ్‌సై ట్ ద్వారా ఆన్‌లైన్‌లో ప్రీమియం ఫ్లో-ఫోర్జ్డ్ అల్లాయ్ వీల్స్ శ్రేణిని కస్టమర్‌లకు అందించే పాత్రను పోషించ డానికి మేం సిద్ధంగా ఉన్నాం అన్నారు.

# సంక్షేమ పథకాల సృష్టికర్త కేసీఆర్



కాప్రా,మేజర్ న్యూస్ :, ఏ రాష్ట్రంలో లేని ఎన్నో సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి, వాటిని విజయవంతంగా అమలు చేస్తూ, పేదప్రజలకు అండగా నిలిచిన కేసీఆర్ గారిని మూడవసారి ముఖ్యమంత్రిని చేస్తాం అంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలువుకు మీర్ పేట్, శ్రీనివాసనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తమ సంపూర్ణ మద్దతు తెలుపారు. ఈ సందర్భంగా మీర్ పేట్ లో ప్రచారం చేస్తున్న ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారిని శ్రీనివాస నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో, మర్యాదపూర్వకంగా కలిసారు. తమ కాలనీ వాళ్లకు ఏ అవసరం వచ్చినా ఆదుకునే గొప్ప మనసున్న నాయకుడు, పేదలను ట్రస్ట్ ద్వారా సహాయపడుతున్న బండారి లక్ష్మారెడ్డి గారి కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్ : హెచ్. బీ కాలనీ మీర్ పేట్ లో ఉప్పల్ కార్పోరేటర్ రజిత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అందరికీ రావాలంటే ఉప్పల్ లో చెయ్యి గుర్తుపై పోటీ చేస్తున్న పరమేశ్వర్ రెడ్డి గారిని గెలిపించాలని కోరారు. మీకు అన్ని విధాలుగా... ఎల్లప్పుడూ అండగా ఉండే నాయకుడు పరమేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో ఆశీర్వదించాలని పిలువునిచ్చారు. పోలింగ్ బూతులో ఈవీఎంలో ఒకటో నెంబర్ ఉన్న చెయ్యి గుర్తుకే మన ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉంది..

## -పేదల కష్టాలు తీరాలంటే బిజెపి అధికారంలోకి రావాలి.. -ఎమ్మెల్యేగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలి -ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి





కూకట్ పల్లి మేజర్ న్యూస్, డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల తెలంగాణ రాష్ట్రం , మనకు కూకట్ పల్లి నియోజకవర్గం అభివృఎద్ధి సాధిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గపాటి వురందేశ్వరి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి వురందేశ్వరి ఎన్నికలలో భాగంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ జనసేన పార్టీ ఆఫీస్ లో పత్రికా సమావేశంలో పాల్గొని, ఆనంతరం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కెపిహెచ్బి డివిజన్ 6, 9వ ఫేస్ , వసంత్ నగర్, ఎన్.టి ఆర్ విగ్రహం దగ్గర నుండి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తండ్రి పాదాల వద్ద నుండి మాట్లాడడం నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. నరేంద్ర మోడీ దేశంలో అవినీతి లేని పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. అలాంటి నాయకుడు సమక్షంలో పనిచేయడం ఎంతో గర్వంగా ఉందని చెప్పారు. అలాగే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిజాయితీగల నాయకుడని అన్నారు. పవన్ కళ్యాణ్ కూడా నరేంద్ర మోడీ వెంట నడవడం మంచి శుభపరిణామం అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గురించి మాట్లాడుతూ ఇక్కడ చాలా సమస్యలు ఉన్నాయని అన్నారు. రేషన్ కార్డులు,నీటి సమస్య, డ్రైనేజీ సమస్య,వంటివి చాలా ఉన్నాయని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అనుచరులు భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కూకట్ పల్లి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ఆ మార్పు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ తో సాధ్యమవుతుందని చెప్పారు. మీ అమూల్యమైన ఓటును గాజు గ్లాస్ వేసి బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా (అర్బన్) అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, శ్రీకర్ రావు, ప్రితం రెడ్డి, ఎ.సూర్య రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు,డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, మాజీ కార్పొరేటర్లు , జనసేన నాయకులు, డివిజన్ నాయకులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# ప్రజాసేవకై అంకిత భావంతో పని చేస్తున్న మామిళ్ళ ఆనంద్‌ను గెలిపించాలి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :11 సంవత్సరాల నుండి ప్రజాసేవకే అంకితం భావంతోపని చేస్తున్న మామిళ్ళ ఆనంద్ అధిక మెజారిటీతో గెలిపించాలని ఇండియా ప్రజాబంధు పార్టీ అధ్యక్షులు అద్దంకి రంజిత్ ఓఫెర్ తెలిపారు. కూకట్ పల్లి కెపిహెచ్బి కాలనీ 3వ ఫేస్ లో ఇండియా ప్రజాబంధు పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ అధ్యక్షులు అద్దంకి రంజిత్ ఓఫెర్, కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మామిళ్ళ మామిళ్ళ ఆనంద్ తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రంజిత్ మాట్లాడుతూ ఇండియా ప్రజాబంధు పార్టీ స్థాపించి ఐదు సంవత్సరాలు అయ్యింది అని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 22 మంది తో ఎన్నికల్లో పోటీ చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో మా పార్టీ నుండి 33 మంది అభ్యర్థులను పోటీ చేస్తున్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా మామిళ్ళ ఆనంద్ పోటీ చేస్తున్నారని అన్నారు. ఆనంద్ పిజెఆర్ ముఖ్య అనుచరుడు పని చేశారన్నారు. ఇప్పటికీ పేద ప్రజలకు గురించి అలోచించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో మమేకమవుతూ ఉన్నారని అన్నారు. రాజును ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్యం కోసం కృఎషి చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థి వేరే పార్టీకి మారితే వారి యొక్క సభ్యత్వాన్ని పోగొట్టుకునే విధంగా ఆ పార్టీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. కొన్ని విప్లవాత్మక భావాలతో పార్టీ ముందుకు వెళుతుందని అన్నారు. నియోజకవర్గంలో సబ్బండ వర్గాల సకలజనులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు వారందరూ ఆనంద్ ని ఆదరించి సేవ చేయుటకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం అభ్యర్థి మామిళ్ళ ఆనంద్ మాట్లాడుతూ ప్రజలకు సేవను అందించాలని ముఖ్య ఉద్దేశంతో కూకట్ పల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను అని అన్నారు. నాకు ఈ అవకాశం అందించిన ఇండియన్ ప్రజాబంధు పార్టీ అధ్యక్షులు రంజిత్ ఓఫెర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. నియోజకవర్గంలో పేద ప్రజలకు అండగా ఉండి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటానని నియోజకవర్గం అభివృఎద్ధికి కృఎషి చేస్తానని అన్నారు. ప్రజలందరూ నాకు ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. కార్యక్రమం లో ఇండియా ప్రజాబంధు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్‌లో కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

## ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఖైరతాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి పేర్కొన్నారు. వెంకటేశ్వర కాలనీ లో షౌకత్ నగర్, దేవరకొండ బస్తి, ధోబి ఘాట్ ప్రాంతాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి బిఆర్ఎస్ వాళ్ళు వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ గా మార్చిన బిఆర్ఎస్ కి ప్రజలు బుద్ధి చెప్పాలని , కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బీసీ బంధు, మైనారిటీ బంధు, పథకాలను బిఆర్ఎస్ బంధు లాగా బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలకు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుందని, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల తెలంగాణగా చేసింద్రు అని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఇస్తామని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని విజయ రెడ్డి గుర్తు చేశారు. పార్లమెంటు సభ్యురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసినటువంటి 6 గ్యారెంటీలను కరపత్రం ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది. అవినీతి తో కూరుకుపోయిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులని గద్దె దించాల్సిన సమయం వచ్చిందని చెప్పారు.కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు , పలు డివిజన్ల అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరడం ఖాయం : రవికుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ ప్రచారంలో స్పీడ్ పెంచారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ డివిజన్ బృఎందావన్ కాలనీలో వీరూ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై కాలనీ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ లో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృఎషి చేస్తానని ప్రజలకు రవికుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. నియోజకవర్గం వ్యాప్తంగా నిర్వహించిన ప్రతి సర్వేలో బిజెపికి పూర్తిస్థాయి మద్దతు లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా తాము నిర్వహించిన పాదయాత్రలో ఎన్నో సమస్యలను గుర్తించామని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే తన అధికార అండ దండలను ఉపయోగించి తన అనుచరులను పెద్ద చేశారే తప్ప స్థానిక ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఈనెల 30వ తేదీన జరగనున్న ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపైన ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు.

# సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గంలో గులాబీ జెండాలతో రెపరెపలాడిన అన్నానగర్ చౌరస్తా



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; మంత్రి కేటీఆర్ రోడ్ షోకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. సంక్షేమ పథకాల గులాబీజెండాకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి గులాబీ పార్టీకి జై కొట్టారు. ఎటు చూసినా జన సందోహమే కనిపించింది. ఓవైపు వేలాదిమంది గులాబీ సైనికులు మరోవైపు జన ప్రభంజనం పోటెత్తడంతో... జై కేసీఆర్ జై బిఆర్ఎస్ నినాదాలతో అన్నానగర్ చౌరస్తా హోరెత్తింది. కంటోన్మెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు అశేషంగా తరలివచ్చిన జనం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సాయన్న బిడ్డకు అండగా ఉంటామని... ఆమెను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. కంటోన్మెంట్ గడ్డపై ఇతర పార్టీలకు స్థానం లేదని.... వన్ అండ్ ఓన్లీ బిఆర్ఎస్ అంటూ నినాదాలు చేశారు.

# కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి సర్కిల్ వివేకానంద నగర్ డివిజన్ లోని వెంకటేశ్వర నగర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత మధు ముదిరాజ్, వ్యాపార వేత్త శ్రీకాంత్ గుప్త లు మంగళవారం ఆ పార్టీ ని వీడి భారత్ రాష్ట్ర సమితి తీర్థం పుచ్చుకున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృఎద్ధి ప్రధాత బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరేకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు చేతుల మీదుగా బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఈ నెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృఎషి చేయాలని గాంధీ సూచించారు. బిఆర్ ఎస్లో చేరిన సుమారు 50 మంది నాయకులు, యువకులను గాంధీ అభినందించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి సీనియర్ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, మొలుగు హిమగిరి రావు, లక్ష్మీనర్సయ్య, హరనాథ్, కార్తీక్ రావు, ఉపేందర్ గుప్త, అశోక్, వినోద్ , నర్సింగ్ , జగదీష్ , మహేష్, ఇక్బాల్, ఆనంద్, ఉస్మాన్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల బాధలు పోవాలంటే బండి రమేష్‌ను గెలిపించాలి

-నియోజకవర్గంలో అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం -భర్త గెలుపుకై రోడ్ షోలో పాల్గొన్న బండి లకుమాదేవి





కూకట్ పల్లి మేజర్ న్యూస్, నిరుపేదల బాధలు పోవాలంటే కాంగ్రెస్ పార్టీని ను భారీ మెజారిటీతో గెలిపించాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ సతీమణి బండి లకుమాదేవి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బేగంపేట్ డివిజన్ లలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్తి బండి రమేష్, సతీమణి లకుమాదేవి తో రోడ్ షోలో పాల్గొన్నారు. పతి గెలువు కొరకు సతి సైతం అని అడుగులో అడుగేసి ఆసరాగ నిలిచారు. సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పథకాలను ఇంటింటా ప్రచారం చేశారు . అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు ఒక్క శక్తి వంతమైనా అవతారళలో ఉంటారని అన్నారు. సోనియామ్మ మనకు అన్నింట్లో ముందువరుసలో పెట్టారు, మళ్ళీ రావాలి ఇందిరమ్మ రాజ్యం అని అన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలు అలోచించి కాంగ్రెస్ పార్టీ కీ ఓటు వేసి నన్ను గెలిపించాలి అని అన్నారు. కేసీఆర్ టిఆర్ఎస్ అనుచరులు అరాచకాలకు పాలుపడుతున్నారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది మీకు మీ సమస్యలకు అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ డాక్టర్ సత్య శ్రీరంగం, సీనియర్ నాయకులు గోట్టిముక్కల వెంకటేశ్వరావు, డివిజన్ ప్రెసిడెంట్ రమేష్, మహిళా నాయకురాలు రమాదేవి, భారతమ్మ, వేణు, పల్లవు వేణు, మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి అందాయి

## జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి అందాయని స్థానిక బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. వెంగళరావునగర్ డివిజన్ బూత్ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి గోపీనాథ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి అందాయని, ఈ విషయాన్ని పార్టీ కార్యకర్తలు ఓటర్లకు తెలియజేయాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కంచుకోటగా మారడానికి ప్రతి కార్యకర్త బాగా కష్టపడ్డారని ప్రశంసించారు. ఈ క్రమంలో కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందించి రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా నియోజకవర్గంలో పార్కులు, సీసీ రోడ్లు, మురుగు కాలువ పనులు, డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం, శాశ్వత నీటి సమస్య పరిష్కారం కోసం రిజర్వాయర్, దళితుల కోసం దళిత్ స్టడీ సర్కిల్, పేద ప్రజల కోసం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం ఇలా కోట్లాది రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి కట్టెల శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్ దేదీప్య విజయ్, డివిజన్ నాయకులు అంబటి రామకృష్ణ, వేణుగోపాల్, చిన్న రమేష్, శ్యామ్‌రావు, ఆంజనేయులు, డాక్టర్ ఆఫ్తాబ్, నాగేశ్వర్‌రావు, చంద్రశేఖర్, కిట్టు, కట్టాలక్ష్మి, వెంకటమ్మ, విజయ, సుజాత, బూత్ ఇంచార్జ్‌లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మమ్మల్ని ఆశీర్వదించండి

-అశ్విని సుబ్బారావును కలిసిన జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

-బిజెపి బలపరిచిన అభ్యర్థి జనసేన అభ్యర్థిని గెలిపించాలని హరీష్ రెడ్డి విజ్ఞప్తి

-నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం భారీగా తరలివచ్చిన జన సందోహం





కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ బలపరిచిన భారతీయ జనతా పార్టీ మిత్రపక్షాల అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ప్రముఖ సంఘ సేవకులు అశ్విని సుబ్బారావును కలిసి తనను గెలిపించాలని కోరుతూ విజ్ఞప్తి చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని భరత్ నగర్ గుడిసెట్ రోడ్ మూసాపేట భవాని నగర్, హెచ్ పీ రోడ్, జింకలవాడ, ప్రభాకర్ రెడ్డి నగర్ ఫతేనగర్ తదిత ప్రాంతాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఓపెన్ టాప్ జీప్ పై అభ్యర్థి జీవుపై ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పి. హరీష్ రెడ్డి, ప్రముఖ సినీనటుడు పృూఎథ్వి, మాజీ కార్పొరేటర్ కృూఎష్ణ గౌడ్ తదితరులు నిలబడి ప్రజలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా జనసేన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అఖిలభారత సహకార వార్షికోత్సవం



హయత్ నగర్ మేజర్ న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలహయత్ నగర్ 70వ అఖిలభారత సహకార వారోత్సవాల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.జ్యోత్స్నప్రభ. మాట్లాడుతూ.. విద్యార్థులు సహకార భావాన్ని పెంపొందించుకొని తమ భవిష్యత్తును వారే తీర్చిదిద్దుకోవాలని అన్నారు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ సంఘాల సమాఖ్య శిక్షణా కళాశాల ప్రిన్సిపల్ భూక్య వెంకన్న పాల్గొని సహకార భావం, లక్ష్యాలు, ఉద్దేశాలు, సహకార తత్వం ఒక్కరి కోసం అందరి కోసం ఒక్కరు అనే నిదానాన్ని ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారుఖీ, ఎన్ఎస్ఎస్ . ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జహీదా బేగం, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రవీందర్, ఆంగ్ల అధ్యాపకులు విద్యాసాగర్ . విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆగడాలు మితిమీరి పోవడంతోనే కాంగ్రెస్‌కి ప్రజల మద్దతు : రాజు యాదవ్



సోమాజిగూడా/మేజర్ న్యూస్: నమ్మి అధికారం ఇచ్చిన బి.ఆర్.ఎస్ పార్టీ కి అధికార అహంకారం ఎక్కువై పోవడంతో నే ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైవు మళ్లారని రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వ మే నని ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన రాజు యాదవ్ తెలిపారు. ఉద్యమ సమయం నుండి బి.ఆర్.ఎస్ పార్టీ లో కొనసాగుతున్న తమను పార్టీ గుర్తించక పోవడంతో పాటు యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు రాజు యాదవ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీకి 22 ఏళ్లుగా సేవ చేశామని, ఉద్యమ కారులను ఏనాడు బి ఆర్ ఎస్ పట్టించుకోలేదని,బలవంతవు కేసులు, అరాచకాలకు విసిగి రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కావున కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు.తెలంగాణ మంత్రుల, నాయకులు ఆర్థికంగా అప్పుడు ఎలా ఉన్నారో ఇప్పుడు ఎలా ఉన్నారో ప్రజలు గమనిస్తున్నారన్నారు.తెలంగాణ లో అప్పట్లో కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృూఎద్దే కానీ రాష్ట్రం సిద్దించాక జరిగిన అభివృూఎద్ధి శూన్యం అన్నారు.పథకాలు ఎంతమందికి అందాయో ప్రజలను అడిగితే చెవుతారన్నారు.కమీషన్లతో బి ఆర్ ఎస్ నాయకులు మాత్రమే అభివృూఎద్ధి చెందారన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవులందరు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## లంకల గెలుపు జూబ్లీహిల్స్‌కే మలుపు - హరిత దీపక్ రెడ్డి

గడప గడపకి బొట్టు కార్యక్రమంలో ప్రచారం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని గెలిపిస్తే జూబ్లీహిల్స్ ని అభివృూఎద్ధి పదం లో నడిపిస్తారని జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి సతీమణి హరిత పేర్కొన్నారు. మంగళవారం యూసుఫ్ గూడా, శ్రీనగర్ కాలనీ బూత్ నెంబర్ 230 లలో గడప గడప కి బొట్టు కార్యక్రమం లో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బీజేపీ తోనే అభివృూఎద్ధి సాధ్యమని, ప్రధానమంత్రి మోడీ పాలన కి స్పూర్తిగా రాష్ట్రం లో బీజేపీ అధికారం వస్తున్న సందర్భంగా జూబ్లీహిల్స్ నుంచి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని హరిత కోరారు. కార్యక్రమం లో బీజేపీ సెంట్రల్ హైదరాబాద్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గారపాటి అనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 'కాంగ్రెస్ గెలుపు తథ్యం'-అనిల్ కుమార్‌యాదవ్



ముషీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ ప్రచారం నిర్వహించారు. అంజన్‌కుమార్ యాదవ్ కుమారుడు ఎం.అనిల్ కుమార్‌యాదవ్ ప్రచారంలో పాల్గొనడం విశేషం .ముషీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ఓటు వేసి అంజన్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఉంటే నూతనగృహనిర్మాణం కసం రూ.5లక్షలు కాంగ్రెస్ గెలిచాక ఇస్తుందన్నారు.ఇల్లులేని పేదవారికి ఇంటి స్థలంతో పాటు రూ.5లక్షల ఆర్థికసహాయం ఇస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రంగా చేస్తామన్నారు.నిరుద్యోగులకు ఉద్యోగనోటిఫికేషన్లు వెంటనే వేసి ఉద్యోగాలభర్తీ చేస్తామన్నారు.అన్ని సామాజిక వర్గాలు కాంగ్రెస్ గెలుపుకు మద్దతు ఇస్తున్నాయన్నారు.నెంబర్1 స్థానంలో అంజన్‌కుమార్ యాదవ్‌ను ప్రజలు నిలపాలని కోరారు.అంజన్ గెలుపు ఖామయన్నారు. యువత మొత్తం కాంగ్రెస్ వైపే ఉందన్నారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# బిజెపి గెలుస్తుందని సర్వేలు చెబుతున్నాయి

### కూన శ్రీశైలం గౌడ్ ఎన్నికల ప్రచారం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సర్వేలన్నీ బిజెపి గెలుస్తుందని చెబుతున్నాయని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండో స్థానం కోసం పోటీ పడుతున్నాయని బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం 129 డివిజన్ లో కళావతి నగర్, ఏపీఏసీ కాలనీ, రాజీవ్ గాంధీ నగర్, శివాలయ నగర్, మస్తాన్ బిల్డర్స్, లక్ష్మీ నగర్, సూరారం విలేజ్, విశ్వకర్మ కాలనీల్లో కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రచారంలో మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలకగా, పెద్ద ఎత్తున ప్రజలు హాజరై శ్రీశైలం గౌడ్ కి తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. అనంతరం కాలనీలో నెలకొన్న సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి హామీలు ఇస్తూ, కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పార్టీ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి హనుమంత్ రెడ్డికి ప్రజలు గుర్తుకొస్తారని, గత తొమ్మిది సంవత్సరాలలో ఎన్నడూ ఆయన ప్రజలకు అందుబాటులో లేడని, ప్రజా సమస్యల పట్ల ఎన్నడూ కొట్లాడాలేదని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వివేకానందకు కేసీఆర్ తో కొట్లాడి ప్రత్యేక నిధులు తీసుకొచ్చే దమ్ము లేదని, సిద్దిపేట గజ్వేల్, సిరిసిల్ల లాగా కుత్బుల్లాపూర్ ఎందుకు అభివృఎద్ధి కాలేదని ప్రశ్నించారు? ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు దుర్యోధనరావు సీనియర్ నాయకులు బక్క శంకర్ రెడ్డి, చౌడ శ్రీనివాస్, నాగేల్ల శ్రీనివాస్, బావిగడ్డ రవి, పత్తి రఘుపతి, చండి శ్రీనివాస్, సుశాంత్ గౌడ్, వారాల మహేష్, రాజేష్ మిశ్రా, సంగీతా పాత్ర తదితరులు పాల్గొన్నారు.

# నాన్నని భారీ మెజార్టీతో గెలిపించండి

## ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ కుమారుడు పృథ్వీ గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజక వర్గంలో తన తండ్రి ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ చేసిన అభివృఎద్ధి పనులను చూసి మరోమారు గెలిపించాలని అరెకపూడి గాంధీ కుమారుడు అరెకపూడి పృథ్వీ అన్నారు. మంగళవారం కొండాపూర్ బొటానికల్ గార్డెన్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పృథ్వీ గాంధీ మాట్లాడుతూ.. శేరిలిం గంపల్లి నియోజకవర్గం ను ఎంతగానో అభివృద్ధి చేశారని , రాబోయే రోజుల్లో మరింత అభివృఎద్ధి చేస్తారని తన తండ్రిని నిండు మనసుతో ఆశీర్వదిం చాలని కోరారు.అభివృఎద్ధి, సంక్షేమం సుస్థిర పాలన అందించే సత్తా సీఎం కేసీఆర్కే ఉందని, కాంగ్రెస్, బీజేపీ బూట కపు మా టలు విని ప్రజలు మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు మరియు కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలి

## ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీని భారీ మెజార్టీతో గెలిపిద్దాం : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రతి ఇంటికి సంక్షేమ పథకం ప్రతి డివిజన్ అభివృఎద్ధి బాటలు నడిచేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృఎషి కృఎషి చేస్తుందని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.మంగళవారం డివిజన్ పరిధిలోని రాజీవ్ గృఎహకల్పలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కార్పొరేటర్ రాగం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లోని అన్ని కాలనీలలో సౌకర్యవంతమైన రహదారులు, తాగునీరు, డ్రైనేజీలు, వరద కాలువలు, పార్కులు వంటి ఎన్నో మౌలిక వసతులను కల్పించారని తద్వారా ప్రజలకు ఎంతో సౌలభ్యం లభించిందన్నారు. అభివృఎద్ధికి పాటుపడే గాంధీకే, మరోమారు ఓటు వేసి గెలిపించి ఓటుతో మూడోసారి విజయాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, డివిజన్ గౌరవ సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్ శ్రీకళ, బూత్ కమిటీ సభ్యులు, ఆయా బస్తీ కమిటీ అధ్యక్షులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# 'ముషీరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రచారజోరు'



ముషీరాబాద్ నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ రోడ్ షో ఉంటుందని, అలానే నగరంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఉంటుందని.. ఈ సభలు బీఆర్ఎస్ గెలుపుకు దోహదపడ్తాయని ముషీరాబాద్ ఎమ్మెల్యే ,ముషీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్ అన్నారు. అన్ని డివిజన్లలో ప్రచారం సాగిందన్నారు. ఇతర పార్టీల నుండి అధిక సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరికలు జరిగాయన్నారు. ఇదే బీఆర్ఎస్ గెలుపును ఖాయం చేస్తున్నాయన్నారు. ఎన్నికలకు సర్వం సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ముషీరాబాద్ గెలుపును సీఎంకు కానుకగా ఇస్తామని ముఠాగోపాల్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజల సంక్షేమానికి హామీ ఇస్తుందన్నారు. ప్రతికుటుంబానికి 5లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. తెల్ల రేషన్‌కార్డున్న 93లక్షల కుటుంబాలకు రాష్ట్రవ్యాప్తంగా లబ్ధి చేకూరుతుదన్నారు.రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు పై అందరికీ సన్నబియ్యంపంపిణీ చేస్తామన్నారు. రానున్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో దశల వారిగా దివ్యాంగులకు 6వేలు ఆసరా పెన్షన్ ఇస్తుందన్నారు. రైతు బందు రూ.16వేలు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, కేసీఆర్ ఆరోగ్యరశ్రీ 15లక్షలు, అర్హులైన పేద కుటుంబాల మహిళలకు సౌభాగ్యలక్ష్మి రూ.3వేలు, గ్యాస్ సిలండర్ రూ.400కే అందిస్తామన్నారు. మహిళాసమాఖ్యలకు సొంతభవనాలు ,హైదరాబాద్ మరో 1లక్ష డబుల్ బెడ్రూం ఇళ్ళు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తుందని ముషీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ,ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. తనను గెలిపించాలని కోరారు.నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రచారం వేగవంతంగా జరుగుతుందని, ఇంటింటిప్రచారాలు, ప్రచారరథాలు, కళాకారులతో ఆటాపాటలతో ప్రచారం,డప్పు వాయిద్యాలు..ప్రచారం హోరెత్తుతుందని, రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ముఠాగోపాల్ అన్నారు.



తెలంగాణ గవర్నర్ డా.తమిళ్‌సై సౌందర రాజన్ , మంత్రి హరీశ్‌రావు కోటిదీపోత్సవంలో పాల్గొన్నారు.కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఈ వేడుకలు ఎన్టీఆర్ స్టేడియంలో వైభవంగా జరుగుతున్నాయి–ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# బిజెపి అభ్యర్థి గెలుపు కోసం స్రవంతి ప్రచారం



జగదిరిగుట్ట, మేజర్ న్యూస్: శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి ఎం. రవి కమార్ యాదవ్ గెలువును కాంక్షిస్తూ మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చావ్ ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి చేయడం తధ్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను దారి మళ్లించి కమిషన్లు కొడుతూ ప్రజానీకానికి మోసం చేస్తున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ గెలువుతో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సైతం అధికార పార్టీ నాయకులు చేస్తున్న ఆగడాలు శృఎతిమించిపోయాయని ఆగడాలను అరికట్టాలంటే శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఎం రవి కుమార్ యాదవ్ ను గెలిపించాలని కోరారు.

# ప్రజల పక్షపాతి సీఎం కేసీఆర్

- బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే బేగంపేట అభివృద్ధి
- అభివృద్ధి చూసి ఓటేయండి
- అభివృద్ధి చేసే నాయకుడిని గెలిపించండి
- పదిళ్లలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ
- మరోసారి ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : 60 ఏళ్లుగా పాలించిన కాంగ్రెస్, బిజెపి పార్టీలు బేగంపేట దుస్థితి మార్చలేకపోయాయని కేవలం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 ఏళ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో చరిత్రలో నిలిచిపోయే పనులు చేసి చూపించామని కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావు పేర్కొన్నారు. బేగంపేటలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద ర్యాలీలో ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు, కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేగంపేట ప్రాంతం పల్లపు ప్రాంతంలో ఉండడంవల్ల వర్షాలు వచ్చినప్పుడు వరదనీరు ఇక్కడికి చేరుకుని అస్తవ్యస్తంగా ఉన్న మాట వాస్తవమేనని అన్నారు. అయితే దానిని 50% వరకు తగ్గించామని తెలిపారు. ఇందుకనుగుణంగా మంత్రి కేటీఆర్ పక్కా ప్రణాళికతో భూగర్భ పైప్లైన్ నిర్మాణం నాళాల విస్తరణ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో బేగంపేట వాసులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఇప్పటికే గతంలో ఉన్న ఈ పరిస్థితిని కొంతమేర తగ్గించ గలిగామని అన్నారు. ప్రజలు కూడా అందుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎన్నో ఏళ్లుగా బేగంపేట వాసులు పడుతున్న స్మశాన వాటిక కష్టాలను తొలగించామని నేడు అత్యాధునిక సదుపాయాలతో బేగంపేట వాసులకు స్మశానం వాటిక నిర్మించామని అన్నారు. నియోజకవర్గంలోజరుగుతున్న అభివృాఎద్ధిని చూసి ఓటేయాలని ప్రజలను కోరారు. మంచి పనులు చేసిన సీఎం కేసీఆర్ ను ప్రజలు ఆశీర్వదించాలని , తెలంగాణకు సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని చెప్పారు. ప్రతి గల్లీ గల్లీకి సిసి రోడ్లు అన్ని కులాలు, మతాలవారికి వారి సంప్రదాయాలు కనుగునంగా ప్రోత్సాహకాలు అందించే ముఖ్యమంత్రి కేసీఆర్ నీ తిరిగి మళ్లీ అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

## జనసేనలో 150 మంది చేరిక



హైదరాబాద్, మేజర్న్యూస్: కూకట్పల్లి జనసేన అభ్యర్థి ప్రేమ్కుమార్ సమక్షంలో ఎర్రా గంగాధరం ఆధ్వర్యంలో 150 మంది ఉద్యోగులు, యువకులు జనసేన పార్టీలో చేరారు. ప్రతి జన సైనికులు ఇంటింటా ప్రచారం చేసి కూకట్పల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా ఎగురవేస్తామని ఎర్రా గంగాధరం తెలిపారు.

## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

:కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృాఎద్ధి సాధ్యమని, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటి పథకాలను అమలు చేయడం జరుగుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా 126 డివిజన్ జగద్గిరిగుట్ట శ్రీనివాస్ నగర్ బస్ స్టాండ్ వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి, ప్రచారాన్ని ప్రారంభించారు. పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భగతసింగ్ నగర్ మీదుగా మాక్దూమ్ నగర్ వద్ద మార్గ మధ్యంలో ప్రజలకు అభివాదం చేస్తూ చివరగా జగద్గిరిగుట్ట బస్ స్టాండ్ వద్ద ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకే తమ అమూల్యమైన ఓటు వేసి గెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట మోచ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ, 126 డివిజన్ ప్రెసిడెంట్, మాజీ వార్డ్ మెంబెర్ వన్నీర్ గణేష్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ .. కాంగ్రెస్‌కు బీటీమ్, ఎంఐఎం.. బీఆర్ఎస్‌కు బీ టీమ్

- శేరిలింగంపల్లిలో బీజేపీ గెలుపు ఖాయం : తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు అన్నామలై
- ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్ నిర్వహించిన రోడ్ షోలో అన్నామలై ప్రచారం
- పాల్గొన్నమాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,పార్టీ శ్రేణులు,కార్యకర్తలు,నాయకులు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలన అవినీతికి మోడల్ గా మారిందని తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు అన్నామలై ఆరోపించారు. మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆలిండ్ ఫ్యాక్టరీ నుండి చందానగర్ క్రిస్టల్ గార్డెన్ వరకు వేలాదిమంది కార్యకర్తలు, యువకులు, మహిళలతో రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు అన్నామలై,మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిలు పాల్గొని శేరిలింగంపల్లి బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయినప్పుడు కేసీఆర్ చాలా వాగ్దానాలు చేశారని, అధికారంలోకి వచ్చిన తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ఆరున్నర లక్షల కోట్లు అప్పులు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ తన అవినీతితో రాజకీయాలను భ్రష్టు పట్టించారని ఆరోపించారు. 8 కోట్ల జనాభా కలిగిన తమిళనాడు రాష్ట్రంలో రూ. 7 లక్షల కోట్ల అప్పు ఉంటే.. 4 కోట్ల జనాభా ఉన్న తెలంగాణ రాష్ట్రం రూ. 6.5 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. దేశమంతా ఇప్పుడు నరేంద్రమోదీ మోడల్ కోరుకుంటోందని చెప్పారు. బీజేపీ హయంలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్నామని చెప్పారు. బీఆర్ఎస్ .. కాంగ్రెస్ కు బీటీమ్, ఎంఐఎం.. బీఆర్ఎస్ కు బీ టీమ్ అని అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేస్తాడనే రవికుమార్ యాదవ్ కు బీజేపీ టికెట్ ఇచ్చిందని చెప్పారు. రవికుమార్ యాదవ్ లాంటి మంచి వ్యక్తికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

## బీజేపీకి మద్దతుగా మహారాష్ట్ర ఉపముఖ్యమంతి దేవేందర్ ఫడ్నవీస్ ప్రచారం



ముషీరాబాద్,మేజర్న్యూస్ః ముషీరాబాద్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పూసరాజుకు మద్దతుగా మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేందర్ ఫెడ్నవీస్ దోమలగూడలో రోడ్‌షో నిర్వహించారు.ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బీజేవైఎం ఆధ్వర్యంలో బైక్ర్యాలీ నిర్వహించారు. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డా.కే.లక్ష్మణ్,బీజేపీ కార్పొరేటర్లు రచనశ్రీ,పావని వినయ్‌కు మార్, కే.రవిచారి పాల్గొన్నారు.రానున్నది బీజేపీప్రభుత్వమని ఫెడ్నవీస్ పేర్కొ న్నారు. బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని, మాదిగ రిజర్వేషన్‌కోసంకమిటీ ఏర్పా టుకు కేంద్రప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు.అన్నివర్గాల సంక్షేమమే బీజేపీ లక్ష్య మన్నారు.జనసేన పార్టీ బీజేపీతోకలసి రావడం ఆనందకరమన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్‌ది కేవలంప్రచార ఆర్భాటమేనని,రానున్నది బీజేపీసర్కారే నని ఆయ నఅన్నారు.పూసరాజు గెలుపుకు ముషీరాబాద్‌ప్రజలు కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

## పద్మారావుకు వివిధ కుల సంఘాల ఏకగ్రీవ మద్దతు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్‌కు వివిధ సంఘాలు, సంస్థలు, తటస్తులు నుంచి మద్దతు లభిస్తోంది. వివిధ వర్గాలకు చెందిన వారు పద్మారావు గౌడ్‌ను కలిసి ఆయనకు ఎన్నికల్లో బేషరతుగా మద్దతు తెలుసుతున్నారు. నాయి బ్రాహ్మణులకు ప్రోత్సాహం ఈ క్రమంలో తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం ప్రతినిధుల సమావేశం మంగళవారం శ్రీనివాస్ నగర్ కాలనీలోని సంఘం కార్యాలయంలో జరిగింది. సంఘం అధ్యక్షుడు జె. రాంబాబు నాయి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష నాయి, కోశాధికారి శంకర్ నాయి, గౌరవాధ్యక్షుడు మనోహర్ నాయి, నేతలు హరినాథ్, కె. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్‌ను సంఘం నేతలు ఘనంగా సత్కరించారు. గత పదేళ్లుగా సికింద్రాబాద్‌లో నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి పద్మారావు గౌడ్ కృషి చేశారని పేర్కొంటూ, ప్రస్తుత ఎన్నికల్లో పూర్తి మద్దతునిస్తామని రాంబాబు నాయి తదితరులు ప్రకటించారు. ఈ మేరకు ఓ తీర్మానాన్ని పద్మారావు గౌడ్‌కు అందించారు. వారికి పద్మారావు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. నాయి బ్రాహ్మణులను ప్రోత్సహిస్తున్నామని, వారి సాధక బాధకాల్లో భాగస్వామ్యమవుతున్నానని పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణుల సంఘం మద్దతు తెలంగాణ విశ్వ బ్రాహ్మణ సంఘం, పార్సిగుట్ట విభాగం అధ్యక్షుడు ఎల్లగారి శ్రీహరి చారి నేతృత్వంలో ప్రతినిధులు రాఘవ చారి, పెంటాద్రి, రమణా చారి తదితరుల బృందం మంగళవారం పద్మారావు గౌడ్‌ను సికింద్రాబాద్‌లో కలిసి తమ మద్దతును ప్రకటించింది. ఈ మేరకు తమ సంఘం సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని పద్మారావు గౌడ్‌కు శ్రీహర చారి తదితరులు అందజేశారు. వారికి పద్మారావు గౌడ్ కృతజ్ఞతలు తెలిపి వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ని ప్రభుత్వం బీసీ కులాల సంక్షేమానికి ప్రాముఖ్యతను కల్పిస్తోందని, తాను సైతం వ్యక్తిగతంతగా తన వంతు సహకారాన్ని అందిస్తున్నానని పేర్కొన్నారు. హ్యాట్రిక్ సాధించడంలో అన్ని వర్గాల కృషి చేయాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# తండ్రి గెలుపు కోసం తనయుల ప్రచారం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శాసనసభ ఎన్నికల్లో తండ్రి గెలువు కోసం తనయులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ప్రతిరోజు పాదయాత్రలో పాల్గొని పార్టీ కార్యాలయాలను ఓపెన్ చేస్తూ కార్యకర్తల్లో చైతన్యం నింపుతూ ముందుకు సాగుతున్నారు. పంచవతి అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశానికి మన నాయకులు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి కూతురు కొలన్ మేఘనా రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. అక్కడ అపార్ట్మెంట్స్ లో ఉన్న ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తప్పకుండా గెలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి వీధిలో, అపార్ట్మెంట్స్ లో, కాలనీలో ఉన్న ప్రతి ఒక్క సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ఆరు వారంటీల గురించి తెలియజేశారు. ప్రగతి నగర్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వారితో కలిసి చర్చించారు వాళ్ళ ప్రతి ఒక్క సమస్యను విన్నారు. ఈ వయసులో వాళ్లకి కావలసిన ప్రశాంతమైన జీవితాన్ని కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని నమ్ముతున్నారని తెలియజేశారు. మీలాంటి పెద్దవారు ఆశీస్సులు మాపై ఉండడం మాకు ఆశీర్వాదం అని తెలియజేసి ప్రతి ఒక్కరిని తన తండ్రిలా భావిస్తానని వారికి ఏ సమస్య వచ్చినా కన్న కొడుకుల ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూలకంటి లక్ష్మారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, దాసరి మహేష్, ఇంద్ర, మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, క్రాంతి, కె ఎస్ ఆర్ సైన్యం భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజాంపేట్ కార్పొరేషన్‌లోని సమస్యలపై బిజెపి నిరంతర పోరాటం చేస్తూనే ఉంది



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ జనసేన, ఎమ్మార్పీఎస్ మద్దతుతో పోటీ చేస్తూ, ఎన్నికల ప్రచారంలో దూసుకెళుతున్న తరుణంలో నిజాంపేట్ కార్పొరేషన్లో పలు సమస్యలపై గత మూడు సంవత్సరాలుగా బీజేపీ పోరాటం చేస్తూనే ఉందని, నిజాంపేట్ కార్పొరేషన్ మౌలిక వసతుల కల్పన, ప్రజా ఆస్తుల పరిరక్షణ, నిజాంపేట్ ప్రగతి నగర్ నుంచి జెఎన్టియు వరకు వంద ఫీట్ల రోడ్డు, ఫ్లైఓవర్ నిర్మాణానికి హామీ ఇస్తూ మంగళవారం ఎన్నికల మేనిఫెస్టోని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్, జిల్లా ఇంటలిచువల్ ఫోరం కన్వీనర్ ప్రొఫెసర్ చంద్రమౌళి మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ నిజాంపేట్ కార్పొరేషన్ ప్రజల మౌలిక వసతుల కల్పనకు, ప్రజా ఆస్తుల పరిరక్షణ ధ్యేయంగా మాటలు చెప్పడం కాకుండా, రాతపూర్వకంగా ఎన్నికల మేనిఫెస్టోని ఐదు సంవత్సరాలు పూర్తి చేయడానికి హామీ ఇస్తూ ప్రజా విశ్వాసం పొందుతున్నారని అన్నారు. అదేవిధంగా గత 9 సంవత్సరాలుగా అధికార బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వివేకానంద గౌడ్ కనీసం ప్రజలకు మౌలిక వసతులు కల్పించక పోవడమే కాకుండా, ప్రగతి నగర్ నిజాంపేట్ రోడ్డు హామీని మర్చిపోయారని అన్నారు. అదే విధంగా ప్రజాస ఆస్తులు కబ్జాలకు సహకరించిన ప్రజా ప్రతినిధికి మరొకసారి అవకాశం ఎలా ఇస్తారని ప్రశ్నించారు. నిజాంపేట్ కార్పొరేషన్ మేనిఫెస్టో నందు బాచుపల్లి నిజాంపేట్, ప్రగతి నగర్ నుంచి జేఎన్టీయూ వరకు రోడ్డు, ఫ్లై ఓవర్ నిర్మాణం, రైతు బజార్లో ఏర్పాటు, ఆడుకోవడానికి క్రీడా ప్రాంగణాలు, స్టేడియంల నిర్మాణం, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, ఆస్తి పన్ను పై సమీక్ష, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు, ఆయుష్మాన్ భారత్ కార్డు, పేదలకి డబుల్ బెడ్ రూమ్లో, డంపింగ్ యార్డ్ వైకుంఠధామాల ఏర్పాటు, సిటిజన్ చార్ట్ ప్రకారం పనులతో పాటు నెలకొకసారి ఎమ్మెల్యేతో ప్రజావాణి వంటి 16 అంశాలతో మేనిఫెస్టోను ప్రజల ముందుకు తీసుకొనిరావడం జరిగిందన్నారు. శ్రీశైలం గౌడ్ ను ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తారని హామీ ఇచ్చారు. నిజాంపేట్ కార్పొరేషన్ ప్రజలు కులాలకి, మతాలకి, ప్రాంతాలకు అతీతంగా ప్రజలకు చేయాల్సిన పనులు మేనిఫెస్టో రూపంలో తీసుకువచ్చిన జనసేన, ఎమ్మార్పీఎస్ మద్దతు ఇచ్చిన బిజెపి అభ్యర్థి కున శ్రీశైలం గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా అధ్యక్షులు మదన్ గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోంకి రాము, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారంటీలతో ప్రజల జీవితాల్లో వెలుగులు

## కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారంటీలతో ప్రజల జీవితాల్లో వెలుగులు రాబోతున్నాయని కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ కుత్బుల్లాపూర్ వేణుగోపాల స్వామి దేవస్థానం మైదానంలో నిర్వహించిన ప్రజాదీవెన సభలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలను గురించి ప్రజలకు వివరించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ సమస్యలన్నింటినీ తాను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో వారు సంపూర్ణ మద్దత్తు తెలియజేశారు. అనంతరం మాజీ డీసీసీ అధ్యక్షులు ప్రతాప్ మాట్లాడుతూ ప్రధానంగా 4 ప్రాంతాల అభివృఎద్ధి గురించి ప్రజలకి వివరించి మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి వేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కుత్బుల్లాపూర్ అభివృఎద్ధిలో భాగంగా పాత శివాలయం (కుత్బుల్లాపూర్), షాపూర్ రాజీవ్ పార్కు, గవర్నమెంట్ హాస్పిటల్ (కుత్బుల్లాపూర్), భగతసింగ్ నగర్ ఏసర్ ఫర్ హాస్పిటల్, ముద్దావురం 36 గుంటలు వాటి గురించి చిత్ర ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించి హన్మంత్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మహిళా కాంగ్రెస్ సభ్యురాలు దీపారాజ్, యువ నాయకులు కేపీ విశాల్ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి వున్నారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, టీపీసీసీ మాజీ సెక్రెటరీ పి. జీవేందర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ జి. మల్లారెడ్డి, జహంగీర్ భాయ్, తానం శ్రీదర్ రెడ్డి, శ్రీనివాసరావు, రెహ్మాతుల్లా, లాల్ మహ్మద్, మహ్మద్ జాకీర్, ప్రేమ్ కుమార్, ధనలక్ష్మి ఏ బ్లాక్ ప్రెసిడెంట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు, కుత్బుల్లాపూర్ నియోజక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**★కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో చేరికలు ..**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 డివిజన్ చంద్రా నగర్ చింతల్ కి చెందిన బాలిరెడ్డి బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో పూర్ణ చందర్ రావు, పూర్ణ చందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సత్య రెడ్డి, సాయికిరణ్ రెడ్డి, చందు, చంద్రా రెడ్డి, సూర్యచంద్రా రెడ్డి, భావనిస్ లక్ష్మి, రవళి మరో 200 మంది బిఆర్ఎస్ బీజేపీ పార్టీల నుండి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# గెలిపించండి.. శేరిలింగంపల్లిని అభివృద్ధి చేస్తా

**నన్ను గెలిపిస్తే ప్రజలకు సేవకునిగా ఉంటా**

**స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాసరావు జాదవ్**





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికలలో తనకు ఆశీర్వదించి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృఎద్ధి చేసి చూపిస్తానని స్థానిక స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాసరావు జాదవ్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లో శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు మీరు ఆలోచించేది ఒకటే కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కరువు తప్ప మీకు ఏమి ఉండదు. అదే బిఆర్ఎస్ కు ఓటు వేస్తే బిక్కుబిక్కుమని బ్రతకాల్సిన రోజులు వస్తాయని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో అభివృఎద్ధి శూన్యం అన్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అవినీతిని పాద్రదోలి అభివృఎద్ధి చేస్తానని తెలిపారు. తాను గెలిపిస్తే చేపట్టే అభివృఎద్ధి పనులను ప్రజలకు వివరించారు. మన ఆత్మ గౌరవాన్ని దెబ్బ కొట్టి ఇన్ని రోజులు మనని బానిసలుగా చూసిన నాయకులు ప్రస్తుతం మన వర్గాల మీద ప్రేమ ఒలకబోసి ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకం ఒక్కసారి మీ కుటుంబ సభ్యుడిని నన్ను ఆదరించి అసెంబ్లీ ఎన్నికల్లో కంప్యూటర్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# నియోజకవర్గంలో అభివృద్ధి పనులెన్నో చేసాం ఆశీర్వదించండి

**- ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం : కాలనీ వాసులు**

**- రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం : ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్ పల్లి, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావు బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో కలిసి ఇంటింటి ప్రచారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృఎద్ధి, సంక్షేమం అనే నినాదంతో 9 వేల కోట్ల రూపాయల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను అభివృఎద్ధి చేశామని తెలిపారు.రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని తెలియచేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృఎద్ధి , సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు ప్రభుత్వ విప్ తెలిపారు. అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం అని ఈ విజయం ను ముఖ్యమంత్రి కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో ఉంది అని , సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగా ఉంది అని, రాబోయే ఎన్నికల్లో విజయం తథ్యం, బీఆర్ఎస్ పార్టీ హైట్రిక్ విజయం సాధిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, శ్రేయభిలాషులు ,తదితరులు పాల్గొన్నారు

# రవికుమార్ యాదవ్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్ గెలువు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్ పరి, దలోని టెలికామ్ నగర్, రాజీవ్ నగర్ కాలనీ బీజేపీ శ్రేణులతో, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.

## కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలన్నీ టిఆర్ఎస్ పార్టీ గల్లి చోటామోటా నాయకుల జేబుల్లోకి వెళ్తున్నాయని ప్రజలకు వివరించాలని అన్నారు. రాష్ట్రంలో అమలుపరుస్తున్న ప్రతి సంక్షేమ పథకానికి నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరు అయినవే అని అన్నారు.నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో బిజెపి కి వస్తున్న ప్రజాదరణ బట్టే తమ విజయం ఖాయమని అన్నారు. కేంద్ర ప్రతిభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టెలికామ్ నగర్ మాజీ ప్రెసిడెంట్ రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి రవీందర్ రెడ్డి , సీనియర్ నాయకులు వసంత్ కుమార్ యాదవ్, శ్రీరాములు,రాణి, తిరుపతి, నర్సింగ్ నాయక్,రాజు, శ్రీను,కాలనీ వాసులు నరేందర్ రెడ్డి,దినేష్ యాదవ్, మురళి,,డివిజన్ నాయకులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీకి మద్దతుగా మొవ్వ సత్యనారాయణ ప్రచారం





మాదాపూర్,మేజర్ న్యూస్ : అభివృఎద్ధి సంక్షేమమే బీఆర్ఎస్ నినాదామని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ అన్నారు.మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా మాదాపూర్ డివిజన్ ఆదిత్య నగర్ లో మొవ్వ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో ఎమ్మెల్యే గాంధీ చేసిన అభివృఎద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృఎద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బూత్ కమిటీ సభ్యులు, ఆయా బస్తీ కమిటీ అధ్యక్షులు,మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలం : కొలన్ హన్మంత్‌రెడ్డి

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అర్హులైన వారికి డబుల్బెడ్రూం ఇళ్లు, దళితబంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు, పేదవారు ఖాళీ స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి ఇస్తామన్న మూడు లక్షలు రూపాయలు ఇవ్వడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్రెడ్డి, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కె.ఎం. ప్రతాప్, ఎఐసిసి జనరల్ సెక్రటరీ, మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ అబ్జర్వర్ శ్రీమతి దీపా అనిల్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలను కబ్జా నుండి కాపాడి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. కుత్బుల్లాపూర్ గ్రామంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మింపజేసి పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించడం, కుత్బుల్లాపూర్ గ్రామంలో సర్వే నెం. 151లో 36 గుంటల ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకు గురికాకుండా కాపాడడం, ఆ స్థలంలో ఎమ్మార్వో ఆఫీసు, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, ఆర్డీఓ ఆఫీసు భవనాలను నిర్మింపచేయమని స్థానిక శాసనసభ్యునికి, రంగారెడ్డి జిల్లా ఎంఎల్సికి, ప్రస్తుతం ఉన్న జిల్లా మంత్రికి లేఖ ద్వారా విన్నవించడం జరిగిందన్నారు. కానీ నేటికీ ఆ స్థలంలో ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించకపోవడంతో అవి అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయన్నారు.భగత్సింగ్ నగర్లో ఒక ఎకరా 12 గుంటల ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకు గురికాకుండా కాపాడి అందులో పేదల కోసం వంద పడకల ఆస్పత్రిని నిర్మించమని నేటి పాలకులను కోరామని కానీ నేటివరకు కార్యరూపు దాల్చలేదు. దత్తాత్రేయనగర్లో 1200 గజాల ప్రభుత్వ స్థలాన్ని కాపాడి కరెంటు కష్టాల నుండి విముక్తి పొందడానికి అందులో 33/11 కెవి సబ్స్టేషన్ను నిర్మింపచేయమని కోరామని కానీ పాలకుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ సబ్స్టేషన్ను నిర్మించలేకపోయారన్నారు. షాపూర్నగర్లో ప్రభుత్వ స్థలాన్ని కాపాడి అందులో రాజీవ్గాంధీ పార్కును నిర్మింప చేశామన్నారు. మీనాక్షి ఎస్టేట్లో, గాయత్రినగర్లో



పార్కులను అభివృఎద్ధి పరచడం జరిగిందన్నారు. నేటి దుష్ట అహంకార పరిపాలనను అంతమొందించాలంటే ఈ నెల 30వ తేదీన జరగబోయే శాసనసభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కొలను హన్మంత్రెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు జహంగీర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోలీసు జీవేందర్రెడ్డి, బెంబడి మల్లారెడ్డి, యుద్ధంరెడ్డి, అవిర జేమ్స్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాచనోళ్ల లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లద్దిపీర్ల నర్సింగ్గౌడ్, తానం శ్రీధర్రెడ్డి, రహ్మతుల్లా, బిజ్జిలి కృఎష్ణ, గార శ్రీనివాస్, అల్లాబక్ష్, జెస్సీపాల్, విజయభాస్కర్, జాకీర్, రషీద్, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఐఎన్టియుసి నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగదీశ్వర్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

## కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ లోని మయూరి నగర్ లో శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ ని గెలిపించాలని ఆయన కుమార్తె హారిక పాదయాత్ర నిర్వహించారు.హస్తం గుర్తుకు ఓటేసి తన తండ్రిని భారీ మెజార్టీతో గెలిపించాలని హారిక గౌడ్ ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుధీర్ రెడ్డికి సుభద్రా నగర్ కాలనీ వాసుల మద్దతు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎన్నికల భాగంగా ఎల్.బి.నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సుభద్ర నగర్ కాలనీవాసులు మద్దతు తెలిపారు. మంగళవారం కాలనీ సమావేశంలోనిర్వహించిన సమావేశంలో కాలనీవాసులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన అభివృఎద్ధి పనులను గుర్తు చేశారు. మీ యొక్క హయాంలో అభివృఎద్ధి జరిగింది అని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మిమ్మల్ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు.

# రంగన్నను గెలిపించండి



హయత్ నగర్ మేజర్ న్యూస్ : నేడు ప్రచారంలో భాగంగా ఎల్ బి నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి సామ రంగారెడ్డి గెలువు కోసం సమరశంఖం పూరిస్తూ హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ డివిజన్ లోని హుడా సాయి నగర్ కాలనీ, స్మృ సాయి నగర్, ఆటో సాయి నగర్, గ్రీన్ మీడోస్ అలాగే పలు కాలనీలలో మన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించడం వారు కాలానివాసులతో కలిసి చాలా చురుగ్గా పాదయాత్రలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా.కార్పొరేటర్ మాట్లాడుతూ సామ రంగారెడ్డి ఒక సామాన్యమైన వ్యక్తి అలాంటి వ్యక్తిని గెలిపించుకుంటే అభివృఎద్ధి మన ఇంటికి నడుచుకుంటూ వస్తుంది అని వారు అన్నారు, ఈ ఒక్కసారి బిజెపి ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కాలనీవాసులకు విజ్ఞప్తి అన్నారు ప్రచారంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మహిళా నాయకులు, జీవన్ అన్న సైన్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం : కోన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం సుభాష్ నగర్ మార్కెట్, లాస్ట్ బస్ స్టాప్, వెంకటాద్రి నగర్ లలో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ప్రచారం చేపట్టి, ఎన్నికల్లో బీజేపీకి ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార రథంపై నుండి బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డా.ఎస్ మల్లారెడ్డితో కలిసి, ప్రజలకు అభివాదం చేస్తూ.. ప్రచారం చేపట్టారు. ప్రజలనుండి మంచి స్పందన రావడంతో పాటు కూన శ్రీశైలం గౌడ్ కి తమ సంపూర్ణ మద్దతును స్వచ్ఛందంగా తెలిపారు. సుభాష్ నగర్ లో కనీస మౌలిక వసతులు కల్పించడంలో ఈ ఎమ్మెల్యే విఫలమయ్యాడని, తనను గెలిపిస్తే సుభాష్ నగర్ లో రోడ్లు, డ్రైనేజీలు వంటి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పదేండ్లు ఉన్నా.. ప్రజలకు చేసింది శూన్యమని, గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చాలా అభివృద్ధి పనులు చేశానని, మళ్లీ గెలిస్తే అంతకుమించి అభివృద్ధి చేస్తానని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగాలు, పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు, ఇండ్ల పట్టాలు, ప్రతి కుటుంబానికి 10 లక్షల ఆరోగ్య భీమా వస్తాయని తెలిపారు. మతం పేరిట తీసుకొచ్చే రిజర్వేషన్లు ఎత్తివేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులు కంది శ్రీరాములు, హనుమాన్ కచావా, కుమ్మరి శంకర్, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## 'లేడీ లెజెండ్' జాతీయ పురస్కారం అందుకున్న 'అపర్ణ'



ముషీరాబాద్,మేజర్న్యూస్ః సంగీతనృత్యగురువు ఆధ్యాత్మికవేత్త, సంఘసేవ కులు అపర్ణకు త్యాగరాయగానసభలో అమృతవర్షిని సినీసంగీత విభావరి అధ్యక్షులు డా.కొండల్‌రావు చేతులమీదుగా ఘనసత్కారం జరిగింది.తనను సత్కరించి అవార్డు ఇచ్చినందుకు సంతోషంగా ఉందని అపర్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు.కళాసేవలో కళాకారులకు,కళాసంస్థలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అపర్ణ పేర్కొన్నారు..ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో కళాకారులను ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. కళాసంస్థలనేవి కళాకారులను నిరంతరం ప్రోత్సహించాలని ఆమె సూచించారు.కార్యక్రమంలో డా.మల్లెపూల వెంకటరమణ,పరిమళ ,జైహింద్,మంజుల ,నాగమణి,,సుబ్రహ్మణ్యం,హీరో వినోద్,నరేంద్ర,లు పాల్గొన్నారు.అపర్ణను ఘనంగా సత్కరించారు.

# టిఆర్ఎస్ రాక్షసుల పాలన పోవాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుంది

## బిఆర్ఎస్ అంతం నా పంతం : దరువు అంజన్న

నిజాంపేట్ మేజర్ న్యూస్ : టిఆర్ఎస్ రాక్షసుల పాలన పోవాలంటే అది కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని భావించి కాంగ్రెస్ లో చేరినట్లు దరువు అంజన్న తెలిపారు. ఉద్యమాల పురిటి గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ యుద్ధ వీరుడు మాజీ ఓయూ జెఏసి చైర్మన్ దరువు అంజన్న మంగళవారం గాంధీభవన్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాణిక్ రావు ఠాక్రే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దరువు అంజన్న మాట్లాడుతూ దొర గడీల బంధీ అయిన తెలంగాణ తల్లికి విముక్తి కలిగిస్తానని ప్రతిజ్ఞ చేశారు. 60 ఏండ్లు పోరాడి సాధించుకున్న తెలంగాణ కెసిఆర్ చేతిలో పెడితే ఈ పది సంవత్సరాలలో ఐదు లక్షల అప్పుచేసి బిక్షవు తెలంగాణ చేశారని అన్నారు. తెలంగాణలో ఒకవైపు నిరుద్యోగుల ఆత్మహత్యలు మరొకవైపు రైతుల ఆత్మహత్యలు విలయతాండవం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకుంటానని బిఆర్ఎస్ పాలనను అంతం చేసేంతవరకు తన పాట ఆపనని కుటుంబ పాలన అంతం చేసి ప్రజాస్వామికి తెలంగాణను సాధిస్తానని శపథం చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలోని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు.



## 'ప్రజాసంక్షేమానికి అభయహస్తం కాంగ్రెస్‌పార్టీనే'- ఎం.అంజన్ కుమార్ యాదవ్



ముషీరాబాద్‌మేజర్‌న్యూస్ ః సంక్షేమానికి 'అభయహస్తం' కాంగ్రెస్‌పార్టీనేనని , ముషీరాబాద్‌లో హస్తం గుర్తుకు ఓటువేసి ప్రజలు తనను గెలిపించాలని ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. అడిక్‌మెట్‌లో పలువురు ఇతరపార్టీ నేతలు కాంగ్రెస్ లో చేరారు. ఈ సంందర్భంగా అంజన్ మాట్లాడారు. కాంగ్రెస్ గెలిచే పార్టీ అని అన్నారు. మహిళలకు ప్రతినెల 2500రూపాయలు, రూ.500కే గ్యాస్‌సిలిండర్,ఆర్టీసీ బస్సులో మహిళకు ఉచిత ప్రయాణం సంక్షేమాలు 'మహాలక్ష్మి' పథకంలో ఉన్నాయని అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్ నెలవారి అందిస్తామన్నారు. రూ.10లక్షలు 'ఆరోగ్యభీమా' ఉంటుందన్నారు. ఇళ్ళులేని వారికి 'ఇందిరమ్మ ఇళ్ళు' ఇస్తామన్నారు.' యువవికాసం' పథకంలో విద్యాభరోసా విద్యార్థులకు రూ.5లక్షలు అందిస్తామన్నారు. 'గృహజ్యోతి' పథకంలో 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు.' రైతుభరోసా 'పథకంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు.

## దివ్యాంగులకు నేనున్నానంటూ ఆర్థిక భరోసాగా నిలిచిన సీఎం కేసీఆర్ : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం అభాగ్యులైన, ఆసరా అవసరమైన దివ్యాంగులకు నేనున్నానంటూ అండగా నిలిచి వారికి ఆర్థిక భరోసాగా నిలిచారని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. మంగళవారం 129 – సూరారం డివిజన్ పరిధిలోని షాపూర్ నగర్ ఎం.జే.ఎస్ గార్డెన్ వద్ద నిర్వహించిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ కె. వాసుదేవ రెడ్డి లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకుల హయాంలో పెన్షన్ రెండు వందల రూపాయలు ఇచ్చేందుకు నాన అవస్థలు పడేవారని కానీ నేడు బిఆర్ఎస్ పాలనలో 4016 రూపాయలను అందిస్తున్న మనసున్న మారాజు సీఎం కేసీఆర్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దాదాపు 4653 మందికి ఆసరా పెన్షన్లను, గిఫ్ట్ ఏ స్మైల్ కింద 150 మంది దివ్యాంగులకు స్కూటీలను అందించామని, సుభాష్ నగర్ డివిజన్ లో దివ్యాంగులకు లూయిస్ బ్రెయిలీ భవనం పేరుతో ప్రత్యేక భవనాన్ని ఏర్పాటు చేశామని రానున్న రోజుల్లో మరింత మందికి ఆసరా పెన్షన్లను అందజేస్తామన్నారు. ఈ సంక్షేమాన్ని ఇలాగే కొనసాగించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎం.ఎస్.వాసు, గుబ్బల లక్ష్మీనారాయణ, బీసు వెంకటేష్ గౌడ్, మల్లారెడ్డి, శ్రావణ్ కుమార్, సువర్ణ, భ్రమరాంబ, సమీర్, రాములు, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరికల జోరు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్ బీనగర్ బీజేపీ పార్టీలో చేరికలు జోరుగా సాగుతున్నాయి. మంగళవారం అభ్యర్థి సామ రంగారెడ్డి కి మద్దతుగా హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్ పరిధిలోని సూర్య నగర్ పేస్ 2, సూర్య నగర్ ఈస్ట్ పేస్, పరమేశ్వరి కాలనీ, పద్మాలయ కాలనీ, మహా గాయత్రి,హుడా లేఅవుట్తో పాటు పలు కాలనీలలో ప్రాచారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డివిజన్ లోనీ 50 మంది యువకులు పార్టీలో చేరారు, వారికి స్థానిక కార్పొరేటర్ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలానివాసులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన జంగ్ సైరన్‌లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జనసేన పార్టీ, బిజెపి బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ కి మద్దతు తెలిపేందుకు నియోజకవర్గ ఇంచార్జ్ నందగిరి సతీష్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం షాపూర్ నగర్ లోని ఎంజె గార్డెన్ లో జనసేన జంగ్ సైరాన్ సభ ను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ హాజరై, జనసైనికులకు తన ధన్యవాదాలు తెలిపారు.కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ జనసేన మద్దతుతో కుత్బుల్లాపూర్ లో బీజేపీ గెలవడం ఖాయమని అన్నారు. పవన్ కళ్యాణ్ అంటే తనకు వ్యక్తిగతంగా ఎంతో అభిమానమని అన్నారు. రాబోయే రోజుల్లో కుత్బుల్లాపూర్ లోని జనసేన నాయకులకు సముచిత స్థానం కల్పిస్తానమని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారు, వీర మహిళలు అధినేత పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ మద్దతు నిలిచి గెలిపిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి, బీజేపీ నాయకులు, జనసేన నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.




## రెడ్‌హిల్స్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన నాంపల్లి బి.ఆర్.ఎస్. ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్‌కుమార్‌గౌడ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి నియోజకవర్గం బి.ఆర్.ఎస్. పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ మంగళవారం రెడ్‌హిల్స్ డివిజన్‌లోని వీర్‌నగర్,శ్యామ్‌రావునగర్ కాలనీ,చింతల్‌బస్తీ,అంబేద్కర్‌నగర్ తదితర ప్రాంతాల్లో పార్టీ నేతలు,కార్యకర్తలతోకల్సి ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి కారు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతున్న సి.ఎం.కె.సి.ఆర్. ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు స్థానిక ప్రజలు ఆకర్షితులై స్వచ్ఛంధంగా ఏన్నికల ప్రచారంలో పాల్గొని పార్టీ విజయానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్పు రావాలంటే ... కాంగ్రెస్ రావాలి - రేవంత్‌రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే తీవ్ర పరణామాలు ఉంటాయని హెచ్చరిక

రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. తెలంగాణలో మార్పు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరముందని ఏఐసీసీ అధ్యక్ష్యులు రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగ డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ చౌరస్తాలో పాండిచ్చేరి మాజి సీఎం నారాయణస్వామి, రాజ్యసభ సభ్యులు నాసిర్ హుస్సేన్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అజూరుద్దీన్‌తో కలిసి రేవంత్ రెడ్డి మంగళవారం రోడ్‌షో నిర్వహించారు. నాసిర్ హుస్సేన్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో అజూరుద్దీన్‌ని ఎవరు గుర్తు పడతారు అని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు కేసీఆర్, కేటీఆర్‌ల్కు ఒక తెలంగాణలోనే గుర్తిస్తారు, అజూరుద్దీన్‌ను తెలంగాణ ప్రజలే కాదు ప్రపంచ దేశాల ప్రజలు గుర్తిస్తారని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులకు తెలియజేస్తున్న అని దుయ్యబట్టారు. ఎంఐఎం, బీఆర్ఎస్ పార్టీ ఆడుతున్న నాటకాన్ని గ్రహించి ముస్లీం సోదరసోదరీమణులు ప్రజా నాయకుడు అయిన అజారూద్దీన్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పదిసంవత్సరాలు బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారు. బంగారు తెలంగాణ పధాన్ని ప్రక్కకు పెట్టి రాష్ట్రాన్ని అప్పుల ఊభిలోకి నెట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందల్లా అవినీతి, లిక్కర్ రాబడి ఆశతో మందుబాబుల రాష్ట్రంగా మార్చారని, లిక్కర్ వినియోగంలో తెలంగాణ ముందువరసలో ఉండడమే దీనికి నిదర్శనం అని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన డబుల్ బెడ్ రూములు, దళితబంధు లాంటి సంక్షేమ ఫలాలు మీలో ఎంతమందికి అందాయని ప్రశ్నించినప్పుడు మాగంటి అనుచరులకు తప్ప అర్హులైన ఎవ్వరికి అందలేదని ప్రజలు తెలపడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఒక కుటుంబ సభ్యులు అను తేడా లేకుండా కోడలుకు, అత్తకు కుండా పెంఛన్, ఐదు లక్షల బీమ, ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా అర్హులైన వారికి ఇండ్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం, 500 వందలకే వంట గ్యాస్ తప్పకుండా అందజేస్తామని హామీ ఇచ్చారు. పేదమధ్య తరగతి ప్రజలకు ఆరు గ్యారెంటీల పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలుపుతూ ప్రజలకు తన వంతు సేవ చేయాలన్న తలంపుతో మీ ముందుకు వస్తున్న అజూరుద్దీన్‌ను హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ నాయకులపై కేసుల విషయంలో రేవంత్ రెడ్డి స్పందిస్తు కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని వస్తున్న నాయకులు, కార్యకర్తలపై మాగంటి గోపీనాథ్ అనుచరులు భయభ్రాంతులకు గురి చేయడం మానుకోవాలని హితవు పలకుతూ తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అజారుద్దీన్ మాట్లాడుతూ మీకు నిస్వార్థసేవ అందించాలని ఎమ్మెల్యే గా పోటీలో దిగుతున్నాను. పెచ్చుమీరుతున్న రౌడీయిజాన్ని రూపుమాపి మీ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి చేస్తాను ఆదరించండి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్, ఉపేందర్ రెడ్డి, భవాని శంకర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వస్తుంది.. ఆరు గ్యారెంటీలను ఇస్తుంది : కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ వస్తుంది ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలు నెరవేస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి మంగళవారం 126 డివిజన్ జగద్గిరిగుట్ట శ్రీనివాస్ నగర్ బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ ప్రచారంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనగా వారితో కలిసి భగతసింగ్ నగర్ మీదుగా మాక్దూమ్ నగర్ వద్ద మార్గ మధ్యంలో ప్రజలకు అభివాదం చేస్తూ చివరగా



జగద్గిరిగుట్ట బస్ స్టాండ్ వద్ద ప్రజలను ఉద్దేశించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకే తమ అమూల్యమైన ఓటు వేసి గెలించాలని కోరారు. అనంతరం జగద్గిరిగుట్ట మోచ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ, 126 డివిజన్ ప్రెసిడెంట్, మాజీ వార్డ్ మెంబెర్ వన్నీర్ గణేష్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హిందువుల ఓట్లను చీల్చి మజ్లీస్ పార్టీ గెలుస్తోంది-కమిషన్ మాజీ సభ్యులు కె. రాములు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి నియోజకవర్గంలో మజ్లీస్‌లో రౌడీషీటర్లు ఉన్నారని,వారు ఏన్నికల్లో ప్రజలను భయపెట్టి పోలింగ్ బూత్‌ల్లో అక్రమాలకు పాల్పడుతూ ఏన్నికల్లో మజ్లీస్ పార్టీ గెలుస్తుందని, సమస్యాత్మకమైన పోలింగ్ బూత్‌లవద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు లేకపోవడంవల్ల,మజ్లీస్ పార్టీ ఆలాంటి బూత్‌లలో మజ్లీస్ పార్టీ నేతలు ఓటర్లను తప్పుదారి పట్టించి ఓట్లను దండుకుంటున్నారని ఏస్సీ కమీషన్ జాతీయ మాజీ సభ్యులు కె. రాములు అన్నారు. మంగళవారం దత్తాత్రేయనగర్‌కాలనీలోగల బి.జె.పి. నాంపల్లి నియోజకవర్గం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కె. రాములు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సారి జరిగే అసెంబ్లీ ఏన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి ,మజ్లీస్‌పార్టీతో లోపాయికారిగా ఒప్పందం చేసుకుని, నియోజకవర్గంలో కేవలం హిందూవుల ఓట్లను చీల్చి,తమ ఖాతాలో వేసుకుని,పరోక్షంగా మజ్లీస్ పార్టీని గెలిపించేందుకు పాడుపడుతున్నారని,హిందూవులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాటలు నమ్మవద్దని ఆయన కోరారు. నాంపల్లిలో బి.జె.పి. అభ్యర్థి రాహుల్‌చంద్రను గెలిపిస్తే,నియోజకవర్గంలో నెలకున్న సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. బి.జె.పి. నాంపల్లి ఏమ్మెల్యే అభ్యర్థి జె.ఎల్. రాహుల్ చంద్ర ప్రసంగిస్తూ తనను నాంపల్లి నియోకవర్గంనుంచి గెలిపిస్తే తప్పకుండా నియోజకవర్గం ప్రజలు ఏదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని, ఒకసారి తనకు సేవలు అందించే అవకాశం కల్పించాలని ఆయన కోరారు. భోజగుట్టలో ఇండ్ల నిర్మాణం,ఇళ్ళ పట్టాల విషయంలో నెలకున్న సమస్యను పరిష్కరిస్తానని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో బి.జె.పి. నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్,సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌ఛార్జీ రాజశేఖర్‌రెడ్డి,వి. భుజేందర్ ముదిరాజ్,రజినీ, రాణి,మధు,ముఖేష్,ధన్‌రాజ్,రవి, అంకాలరెడ్డి,విక్కి సింగ్,బాబూరావు తదితరులు పాల్గొన్నారు. ప్రారంభంలో బి.జె.పి. ఏన్నికల మేనిఫెస్టో కరపత్రాన్ని ఆవిష్కరించారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలిపించండి

## కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాణప్రతాప్ నగర్‌లో బిఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావును భారీ మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పేదలకు ఉపకరించే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు, దళిత బంధు, బీసీ బంధు, ఆసరా పించన్లతో పాటు వివిధ సంక్షేమ పథకాలను అమలు జరగాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని ఆమె అన్నారు.

# హకీంపేట్-సనా హెూటల్ -బాబా హెూటల్ ప్రాంతాల్లో పర్యటించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ మంగళవారం టోలిచౌకి హకీంపేట్‌లోని కమ్యూనిటీహాల్,కాలా బంగ్లా,ఎన్.ఎస్.ఎఫ్.కాలనీ, సనా,బాబా హోటల్ పరిసర ప్రాంతాల్లో పాదయాత్రచేసి,ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి త్వరలో జరిగే ఏన్నికల్లో మరోసారి పతంగ్ గుర్తుకు ఓటువేసి తనను మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన స్థానికులను అభ్యర్థించారు. తనను గెలిపించినందుకు భారీ వర్షాలు,వరదలు సంభవించినప్పుడు దగ్గర ఉండి స్థానికులకు అండగా నిలిచి,తనవంతు సేవలు అందించి, బస్తీవాసులు ఏదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తున్నట్లు ఆయన చెప్పారు.

## జియాగూడ డివిజన్‌లో పర్యటించిన బిఆర్ఎస్ కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్. కార్వాన్ నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ జియాగూడలోని పలు బస్తీల్లో పాదయాత్రచేసి ఇంటింటికివచ్చి, ఓటర్లనుకల్సి సి.ఎం.కె.సి.ఆర్.ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలనుచూసి,వచ్చే ఏన్నికల్లో కారు గుర్తుకే ఓటువేసి తనను గెలిపిస్తే, తాను కార్వాన్‌లో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, జియాగూడ కమేళా ఆధునీక కమేళాగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. జియాగూడ డివిజన్‌లోగల బల్దియా కాలనీలో అధునీక హంగులతో డబుల్ బెడ్ రూమ్‌లను నిర్మించడంవల్ల ఈ ప్రాంతాలు ఎంతో అభివృద్ధిపథంలోకి వచ్చాయని ఆయన అన్నారు. దళితులకు దళితబంధు పథకాన్ని అర్హులైన దళితులకు అందించేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.